RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 ‖ సంచిక : 79 ‖ ఆదిలాబాద్ ‖ బుధవారం,జూలై 23, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12




మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీజీటెట్)-2025 ఫలితాలను విడుదల చేస్తున్న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఇతర ఉన్నతాధికారులు



మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ. సీఎంను కలిసిన వారిలో కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ పరిపూర్ణ చారి, ఇతర సభ్యులున్నారు.

## ఉచిత కరెంటు పెండింగ్ బకాయిలను

# చెల్లిస్తాం



హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని... మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రజక, నాయి బ్రాహ్మణుల ఉచిత విద్యుత్ పథకం 25 యూనిట్ల పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని, విద్యుత్ అధికారుల ఏ రకమైన ఒత్తిడి చేయకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం సమర్పించిన వినతి పత్రంలో రాష్ట్రవ్యాప్తంగా 141 మున్సిపాలిటీలో మోడ్రన్ దోబీఘాట్లు గతంలో మంజూరై ఆగిపోయిన వాటిని కూడా నిర్మాణాలు చేపట్టాలని కోరారు.

అదేవిధంగా ఉచిత విద్యుత్తు పథకం పొందని వృత్తిదారులు ఇంకా ఎంతో మంది ఉన్నారని వారందరికీ కూడా నూతన కనెక్షన్ ఇవ్వాలని, షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదాల గురవుతున్న వృత్తిదారులకు రూ:5లక్షల బీమా పథకం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరడం జరిగింది. వాటన్నిటికీ డిప్యూటీ సీఎం సానుభూతి తెలిపారు.

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

- దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి
- ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదు లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ : తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు, జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు.

**ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు...**

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలని పొంగులేటి ఈ సందర్భంగా ఆదేశించారు.

# మహా లక్ష్మి పథకం తో మహిళా సాధికారత

- ♦ మరో మైలురాయి దాటిన తెలంగాణ ఆర్టీసీ
- ♦ ఇప్పటి వరకు ఆర్టీసీ లో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ♦ ఆ విలువ రూ.6700 కోట్లను ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న ప్రభుత్వం



హైదరాబాద్ : రాష్ట్రంలో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం పురస్కరించుకొని బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపో లు ,341 బస్ స్టేషన్ లలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేసిన మొట్టమొదటి మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుంది. ఆర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 6700 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.తెలంగాణ ఆర్టీసీకి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుంది. ఆర్టీసీ లో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహా లక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు ,కండక్టర్ లు , శ్రామిక్ లు ,ఇతర సిబ్బంది అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ప్రయాణికుల భద్రత ,ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని దూరపు ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయం అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రతి మహిళా నెలకు 4-5 వేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటున్నారు.ఆర్టీసీ లో 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపో లు ,341 బస్ స్టేషన్ రేపు జరిగే కార్యక్రమాలు బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలి. అన్ని డిపోలలో మరియు ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించబడతాయి. ఈ సంబరాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు/మంత్రులు/ఎమ్మెల్యేలు/మేయర్లు/ వీఐపీలను సమావేశానికి ఆహ్వానించాలి. మహిళా ప్రయాణీకుల/ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల/కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలి. డిపోలు మరియు ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా మరియు బహుమతితో సత్కరించనున్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు వ్యాస రచన / రంగోలి / చిత్రలేఖనం నిర్వహించాలి. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలి. ఈ పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు & 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్‌లు/భద్రతా సిబ్బందిని సత్కరించాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు.

# తన పుట్టిన రోజు సందర్భంగా

- ☐ ఐదు వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్లను అందించిన కేటీఆర్
- ☐ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్ లో కిట్ల పంపిణీ
- ☐ కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదని విమర్శ

హైదరాబాద్ : తమ పార్టీ అధినేత కేసీఆర్ కు మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే రేవంత్ ప్రభుత్వం కెసిఆర్ కిట్లను ఇవ్వడం లేదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన కేసీఆర్ కిట్లతో మాత శిశు మరణాలు గణనీయంగా తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్ కిట్లను ఇస్తానని ప్రకటించిన కేటీఆర్, గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా హైదరాబాద్ కు చెందిన తల్లి బిడ్డలకు తెలంగాణ భవన్లో కేసీఆర్ కిట్లను అందించారు. గత 20 నెలల నుంచి కేసీఆర్ కిట్లను ఇవ్వకపోవడంతో చాలా మంది తల్లులు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. అందుకే తన పుట్టిన రోజు సందర్భంగా 5 వేల మంది తల్లులకు సిరిసిల్లలో కేసీఆర్ కిట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు. 2014 కు ముందు నేను రాను బిడ్డో సర్కారు దవఖానకు అని జనాలు భయపడేవారన్న కేటీఆర్, ముఖ్యమంత్రిగా కేసీఆర్ తీసుకున్న చర్యలతో సర్కార్ దవాఖానాకే పోవాలని జనాలంతా అనుకున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చిన కేసీఆర్ కిట్లను గత 20 నెలల నుంచి రేవంత్ సర్కార్ ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. కేసీఆర్ మీద ఉన్న అంతులేని ద్వేషం,కోపమే ఇందుకు కారణమని విమర్శించారు.



## సంపాదకీయం

### విద్యావకాశాల కల్పనలో వివక్షా?

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, తన ప్రత్యేక భౌగోళిక, సాంస్కృతిక వారసత్వంతోపాటు, విద్యా దేవత శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి కొలువై ఉన్న పుణ్యభూమి. అయితే, దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉన్నత విద్యావకాశాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటోంది. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్యగా కాకుండా, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణం, ముఖ్యం గా ఏజెన్సీ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసుల ఆత్మగౌరవానికి సంబంధించిన కీలక అంశంగా పరిగణించాలి. ఉన్నత విద్య అందుబాటులో లేకపోవడం వల్ల ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు, ముఖ్యంగా ఆదివాసీ, బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉన్నత చదువులకోసం ఇతర జిల్లాలకు, నగరాలకు వెళ్లడం వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారాన్ని మోపుతోంది. ప్రయాణ ఖర్చులు, వసతి, ఇతర జీవన వ్యయాలు గ్రామీణ, పేదకుటుంబాలకు పెనుభారంగా మారి, చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. నిర్మల్ జిల్లా పాలకుల నిర్లక్ష్యం వల్ల, ఉన్నత విద్య బడుగు బలహీన వర్గాలకు అందనంత దూరంలో కనుమరుగవుతోంది. ఇది కేవలం ఆర్థిక భారం మాత్రమే కాదు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతర విశ్వవిద్యాలయాల్లో చేరడం వల్ల, వారి మేధస్సు, నైపుణ్యాలు స్థానిక అభివృద్ధికి కాకుండా ఇతర ప్రాంతాలకు ఉపయోగపడుతున్నాయి. ఇది జిల్లాకు ఉండాల్సిన మానవ వనరుల సంపదను కోల్పోవడానికి దారితీస్తోంది. ఉన్నత విద్యా సంస్థల లేమి పరిశోధన, ఆవిష్కరణలకు అడ్డుకట్ట వేస్తోంది. స్థానిక సమస్యల పరిష్కారానికి, వనరుల సద్వినియోగానికి అవసరమైన నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం లేదు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రత్యేకతలు, సంస్కృతి, భాష, జీవన విధానాలపై పరిశోధనలు జరగకపోవడం వల్ల అవి అంతరించిపోయే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉన్నత విద్య లేకపోవడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా లభిస్తున్నాయి. ఇది నిరుద్యోగానికి, యువతలో అసంతృప్తికి దారితీస్తోంది. ఆదివాసీ, బహుజన యువతకు విద్య ద్వారా లభించాల్సిన అవకాశాలు దూరమవుతున్నాయి. రాష్ట్రంలోనే కొన్నిప్రాంతాలు విద్యాపరంగా అభివృద్ధి చెందుతుండగా, ఆదిలాబాద్ వంటి జిల్లాలు వెనుకబడిపోవడం ప్రాంతీయ అసమానతలను పెంచుతోంది. ఇది బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తోంది. ఒక విశ్వవిద్యాలయం కేవలం విద్యను అందించే కేంద్రం మాత్రమే కాదు. అది జ్ఞాన ఉత్పత్తి కేంద్రంబీ పరిశోధనలు, కొత్త ఆలోచనల ద్వారా జ్ఞానాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఆధునిక అవసరాలకు తగిన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తుందిబీ స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది, ఉద్యోగాలను సృష్టిస్తుంది. ముఖ్యంగా గిరిజన యువతకు స్థానికంగా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కల్పిస్తుంది. విశ్వవిద్యాలయం సామాజిక చైతన్యాన్ని పెంచుతుందిబీ చర్చలు, మేధోమథనంద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. ఇది సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తుందిబీ స్థానిక గిరిజన కళలు, సంస్కృతి, భాష, చరిత్రపై పరిశోధనలు చేసి వాటిని పరిరక్షిస్తుంది. ఇది వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటుతుంది. గిరిజన విద్యార్థులు తమ సొంత సంస్కృతి, చరిత్రను అధ్యయనం చేయడానికి, దానిని భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక వేదిక అవుతుంది. ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం అనే డిమాండ్ నేటిది కాదు, దశాబ్దాలుగా ఇది ఒక ఆకాంక్షగా కొనసాగుతోంది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి నిర్మల్ పీజీ కళాశాలను శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించడానికి నిధులు మంజూరు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. అయితే, దురదృష్టవశాత్తు, ఆయన అకాల మరణం, తదనంతర స్వార్థ రాజకీయాలు ఈ ఆశలను అడియాశలు చేశాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, ఈ డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, స్థానిక నాయకుల ఒత్తిడితో స్థలం మార్చడం, ఆపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల ప్రతిపాదన వెనక్కి పంపబడింది. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, స్థానిక ప్రజల ఆకాంక్షలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం. పదేళ్లకాలంలో రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినా, ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు కాకపోవడం ప్రభుత్వాల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా పర్యటనల్లో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క, అధికారులకు ఆదేశాలు జారీచేయడం ఆశలు రేకెత్తించాయి. అయితే, ఖమ్మం లో మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించే ప్రక్రియ వేగంగా జరుగుతుండగా, ఆదిలాబాద్ విషయంలో జాప్యం జరగడం జిల్లాపట్ల కొనసాగుతున్న వివక్షను, బహుజనుల అభివృద్ధిని అడ్డుకుంటున్న పాలకుల వైఖరిని స్పష్టం చేస్తోంది. నిర్మల్ పట్టణంలోని ప్రస్తుత పిజి కళాశాల భవనాలు, 25 ఎకరాల అందుబాటులో ఉన్న స్థలం నూతన విశ్వవిద్యాలయానికి అనుకూలమైన ప్రదేశం. ఇది మౌలిక సదుపాయాల కల్పనకు తక్కువ సమయం, వ్యయం తీసుకుంటుంది. శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం కేవలం ఒక విద్యా సంస్థ కాదు, అది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల, ముఖ్యంగా గిరిజనుల, బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు ప్రతీక. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. లేనిపక్షంలో శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ఉద్యోగులు, విపక్ష నాయకులతో కలిసి జిల్లావ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం అనివార్యం. గిరిజనుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఈ ఉద్యమం సాగుతుంది. మంజూరు జరిగి, నిధులు విడుదలై, పనులు ప్రారంభమై, విశ్వవిద్యాలయం ఏర్పడే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. ఈ పోరాటం ద్వారా, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తమ భవిష్యత్తును తామే రాసుకోవడానికి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో, ఆదివాసీల, బహుజనుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి సంకల్పించారు. ప్రభుత్వం ఈ ఆకాంక్షను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుంటుందా, లేక ఈ ఉద్యమం మరింత తీవ్రరూపం దాలుస్తుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# భారత మజ్దూర్ సంఘ్ వ్యవస్థాపకం దేశీయ కార్మిక శక్తి సంఘటితం

జూలై 23వ తేదీ భారత కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయి. ఈ రోజే 1955లో ఢిల్లీలో డాక్టర్ దత్తోపంత్ థేంగడీ ఆధ్వర్యంలో భారత మజ్దూర్ సంఘ్ స్థాపించ బడింది. సంఘం స్థాపనకు ప్రధాన ప్రేరకులు దత్తోపంత్ ఠేంగడి. ఆయన ఒక గొప్ప తత్త్వవేత్త, సంఘ్ సిద్ధాంత వేత్త మాత్రమే కాక, దేశ భవిష్యత్తును కార్మికుల ద్వారా మలిచేందుకు కృషి చేసిన దార్శనికుడు. ఆయన నేతృత్వంలో జూలై 23, 1955న భోపాల్‌లో భారత మజ్దూర్ సంఘ్ కు శ్రీకారం చుట్ట బడింది. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థ, స్వదేశీ పరిశ్రమల ఎదుగుదలకు కేంద్ర బిందువుగా రూపుదిద్దుకుంది. స్వతంత్ర భారతంలో కార్మిక ఉద్యమాలు ఎక్కువగా కమ్యూనిస్టు భావజాలం ఆధారంగా కొనసాగుతున్న నేపథ్యంలో, పూర్తిగా భిన్నమైన దృక్కోణంతో – దేశభక్తి, ధర్మపరమైన శ్రామిక న్యాయ బద్ధత, ఆధ్యాత్మికతతో కూడిన దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా స్టాపించ బడింది. హిందూ ధార్మిక పంథాలకు లోనైన సామాజిక దృక్కోణంతో కూడిన బీఎంఎస్ ఒక ప్రత్యామ్నాయ కార్మిక ఉద్యమంగా ప్రారంభమైంది. డాక్టర్ థేంగడీ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత అనుబంధంతో ఉన్నప్పటికీ, బీఎంఎస్‌ను రాజకీయాలకు అతీతంగా, స్వతంత్రంగా నడిపించాడు. బీఎంఎస్ కేవలం పారిశ్రామిక కార్మికులకే కాదు, వ్యవసాయ కూలీలు, అంగన్ వాడీ కార్యకర్తలు, గిరిజన శ్రామికులు, నిరుద్యోగ యువత, అసంఘటిత రంగ ఉద్యోగులు, ప్రభుత్వం మరియు ప్రైవేటు రంగాల కార్మికుల వరకు విస్తరించిన ఒక సమగ్ర శ్రామిక వేదికగా ఎదిగింది. ఇది ఏ రాజకీయ పార్టీకీ అనుబంధంగా లేదు. ఇది రాజకీయాలకు దూరంగా ఉంటూ, స్వేచ్ఛతో పని చేసే అతిపెద్ద స్వతంత్ర కార్మిక సంఘంగా గుర్తింపు పొందింది. అనేక సందర్భాల్లో నియంత్రిత సంస్కరణలు, మోదీ ప్రభుత్వ కార్మిక కోడ్ బిల్లులపై విమర్శలు, కార్మిక హక్కుల పరిరక్షణలో పోరాట ధోరణి – బి ఎం ఎస్ కార్యకలాపాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, మహిళా కార్మికుల రక్షణ, అసంఘటిత రంగ అభివృద్ధి తదితర అంశాలలో ఈ సంఘం సుదీర్ఘ కాలంగా పోరాడుతోంది. దేశవ్యాప్తంగా ఒకటిన్నర కోట్ల పైగా సభ్యత్వం కలిగి ఉన్న సంఘం – వ్యవసాయ కార్మికులు, ఆటో, ట్రాన్స్‌పోర్ట్, మైనింగ్, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ ఉద్యోగులు, నిర్మాణ రంగ కార్మికులు వంటి అనేక వర్గాలలో శ్రామికుల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తోంది. భారత మజ్దూర్ సంఘ్ వ్యాపకత గణాంక పరంగా పరిశీలిస్తే, 2024 నాటికి ఇది 1.71 కోట్ల మంది సభ్యులతో దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా నిలిచింది. ఇది దేశం లోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించి, పదివేలకు పైగా యూనియన్లను కలిగి ఉంది. నేషనల్ ట్రేడ్ యూనియన్ ఇంటర్ ఫెడరేషన్‌లో ఇది అనుబంధ సభ్య సంఘంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ కార్మిక సంఘటితాలుగా పేరుగాంచిన వామపక్ష ప్రభావిత సంఘాల కన్నా భిన్నమైన మార్గాన్ని అనుసరించింది. స్వదేశీ ఆర్థిక దృక్కోణం, శ్రామికుడికి మానవ గౌరవం, కుటుంబ విలువలు, ఆధ్యాత్మికత మీద ఆధారపడిన సంఘర్షణాత్మక కార్యక్రమాలు బీఎంఎస్ ప్రత్యేకతగా నిలిచాయి.బీఎంఎస్ కార్యకలాపాల పూర్వాపరాలు విశ్లేషిస్తే, ఇది 1970లలో ఎమర్జెన్సీ సమయంలో వ్యతిరేక స్వరంగా నిలబడిన ఘట్టం ముఖ్యమైనది. కార్మిక హక్కులను కాదని పెట్టే ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాట ధోరణితో స్పందించింది. 1991 తర్వాత నూతన ఆర్థిక విధానాలపై తీవ్రంగా విమర్శలు చేసింది. లైబరలైజేషన్, ప్రైవటైజేషన్, గ్లోబలైజేషన్ అనే ఎల్ పి జి విధానాలు దేశీయ పరిశ్రమలను నాశనం చేస్తున్నాయని, అసంఘటిత రంగాల ఉద్యోగులను అసురక్షిత స్థితి లోకి నెట్టుతున్నాయని బీఎంఎస్ స్పష్టంగా నిరసన తెలియ జేసింది. అప్పటి నుండి నేటి వరకు కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వాలతో చర్చలు జరిపే, అప్పుడప్పుడు ఆందోళనలకు దిగే బీఎంఎస్ తన ప్రజాస్వామిక పోరాట పద్ధతిని నిరంతరంగా ప్రదర్శిస్తోంది. డాక్టర్ దత్తోపంత్ థేంగడీ రచనలు, ఆలోచనలు, 'శ్రామిక సమాజ్' సిద్ధాంతం ఆధారంగా బీఎంఎస్ మౌలిక సిద్ధాంతాలు ఏర్పడ్డాయి. ఆయన చెప్పిన 'రాష్ట్రాధిష్ఠిత ఉద్యమం కాదు – సమాజాధిష్ఠిత ఉద్యమం కావాలి' అనే వాఖ్యానికి అనుగుణంగా బీఎంఎస్ కార్యాచరణ సాగింది. కార్మికుడికి కేవలం జీతం, ఉద్యోగ భద్రత కల్పించడమే కాదు %–% అతడి ఆత్మ గౌరవాన్ని, కుటుంబ స్థిరతను, సామాజిక విలువలను కాపాడటం కూడా ముఖ్యమన్నది బీఎంఎస్ సిద్ధాంతం. బీఎంఎస్ కార్యచరణలో భాగంగా కార్మికులకు అవగాహన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, న్యాయ సహాయం వంటి అనేక రంగాల్లో విస్తరించిన సేవలు అందిస్తున్నది. ప్రతి సంవత్సరం జూలై 23న నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవం ద్వారా బీఎంఎస్ తన చరిత్రను స్మరించుకుంటూ, సంస్థ స్థాపకుని త్యాగాలను గుర్తు చేసుకుంటూ శ్రామిక శక్తికి నూతన ఉత్సాహాన్ని పంచుతుంది. ఆ రోజు దేశ వ్యాప్తంగా కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ, శ్రద్ధాంజలి సభలు, ఉపన్యాసాలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఇది కేవలం ఒక సంఘటనా కార్యక్రమం మాత్రమే కాకుండా శ్రామిక చైతన్యానికి నూతన సంకేతంగా మారింది. బీఎంఎస్ కేవలం గత ఘట్టాలను గర్వంగా చెప్పుకునే ఉద్యమంగా కాదు – ప్రస్తుతం పెరుగుతున్న కార్మిక విపత్తులను గమనించి, నిరంతరం స్పందించే ఒక శక్తివంతమైన శ్రామిక వేదిక. నూతన కార్మిక కోడ్ చట్టాలు, ఇ ఎస్ ఐ, ఇ పి ఎఫ్, ఉచిత ఆరోగ్య సేవలు, కనీస వేతనాలు, పింఛన్ విధానాల మార్పుల్లో బీఎంఎస్ జోక్యం ప్రత్యేకంగా నిలిచింది. కార్మికుల పక్షాన నిఖార్సయిన వాదనలు చేస్తూ, ప్రభుత్వాలను ఒప్పించి అనేక రకాల ప్రయోజనాలు సాధించింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ స్థాపన దినోత్సవం అంటే కేవలం ఒక జ్ఞాపకార్థ దినమే కాదు – అది శ్రమ జీవుల గౌరవానికి, సమాజ నిర్మాణానికి, శ్రామికుల హక్కుల పరిరక్షణకు అంకితమైన ఉద్యమ ఆవిర్భావ దినం. శ్రమించే వాడు సృష్టికర్త అనే తత్త్వంతో దేశాభివృద్ధికి దోహదపడే ప్రతి కార్మికుని శక్తిని మేల్కొలిపే శక్తిగా బీఎంఎస్ ఉద్యమం నిలుస్తోంది. ఇది నిజంగా శ్రామిక సమాజానికి ఒక సాంస్కృతిక ప్రేరణా శక్తిగా మారిన సంఘటిత పథం.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# గత తరాల తీపి గుర్తులు రేడియో



ఒకనాడు రేడియో అనేది గోడకు వేలాడే గడియారంలా ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేది. అది కేవలం ఓ సమాచార సాధనం కాదు... అది ప్రతి ఇంటికి ఓ సభ్యుడు, ప్రతి మనసుకు ఓ మిత్రుడు, ప్రతి ఉదయానికి ఓ ఆరాధన. రేడియో అంటే ఓ గొంతు మాత్రమే కాదు – అది ఓ ఊపిరి, ఓ అనుబంధం. పల్లె నుంచి పట్టణం దాకా, బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు, ప్రతి వయస్సు వారికీ రేడియో ఒక్క అనుభూతి. ఆ అనుభూతిని మాటల్లో తేలికగా చెప్పలేం. అది ఒక తేట గీతంలా గుండె గదుల్లోనూ, నొప్పి నిండిన నిశ్శబ్దాల్లోనూ హత్తుకుంటూ ఉంటుంది. తెల్లవారిన వెంటనే ' ఆకాశవాణి" అనే శబ్దంతో ప్రారంభమయ్యే రేడియో స్వరం అది వినగానే మస్తిష్కం తేలిక పడేది. మునుపటి రోజుల్లో ఆ శబ్దం వినగానే ఇంటిలో ఉన్న వారంతా ఒక ప్రశాంత వాతావరణంలో తమ నిత్య పనులు ప్రారంభించేవారు. విందు వినోదాల వేదికగా, విజ్ఞాన వికాస మార్గంగా, ఆధ్యాత్మిక శాంతి సంకేతంగా ఈ మాధ్యమం ఆవిర్భవించింది. ప్రతి రోజు ఉదయం ఆరున్నర గంటల సమయంలో ప్రసారమయ్యే "సుప్రభాతం", "భక్తి రసార్చన", "వేద పారాయణం", "తిరుమల దర్శనం" వంటి కార్యక్రమాలు భక్తి భావంతో సజీవంగా మారేవి. ఆ స్వరాల తాకిడితో ఇంటి వాతావరణం పరిశుభ్ర మయిన అనుభూతి. పల్లె వాడల్లో , నగర వీధుల్లో ఆ స్వరాల పరిమళం వినిపించేది. ఉదయం "చక్కని మంచి మాట" అనే కార్యక్రమం ప్రసారమయ్యేది. మనోధైర్యం, జీవన సత్యాలు, నైతిక విలువల్ని స్పృశించే ఆ స్వల్ప ప్రసంగాలు గుండెకు ఓ వెలుగు. ఒక్కొక్క మాట ఒక్కొక్క జీవన సూక్తిలా మారేది. ఆ తరువాత "ఉదయ వాణి" అనే ముఖ్యమైన కార్యక్రమం – ఇందులో వార్తలు, రైతుల సమాచారం, మార్కెట్ ధరలు, ఆరోగ్య సలహాలు, జానపద గీతాలు, ప్రజలకు ఉపయోగపడే అంశాలు వినిపించేవి. దీనివల్ల ప్రభుత్వం చెప్పేది నేరుగా ప్రజల చెవుల్లోకి వెళ్లేది. ఇది నిజంగా ప్రజాస్వామ్యాన్ని బలపరిచే శ్రవణ వేదిక. ఆదివారం ఉదయాలు మరింత ప్రత్యేకమైనవి. "వినోద వీణ", "ఆనంద సందేశం", "అనురాగ గీతాలు", "జానపద పరిమళం", "భక్తి మంజరి", "ఆరోగ్య భారత్" వంటి కార్యక్రమాలు కుటుంబ సమేతంగా విందులా వినేలా చేసేవి. రేడియో చుట్టూ కూర్చుని తిండి తింటూ వినడం ఒక పండుగ అనుభూతి. ముఖ్యంగా "ఆనంద సందేశం" కార్యక్రమంలో ప్రముఖులు తమ సందేశాలను అందిస్తూ, పాటల ఎంపికతో శ్రోతల హృదయాలను అలరించేది. సాయంత్రాలు, రాత్రిళ్లకు "చిత్ర లహరి", "సినిమా గాసిప్", "వినోదాల వనమాలి", "సంగీత సరితా", "రసరంజని" వంటివి సంగీత ప్రియులకు ఊహకు అందని ఆనందాన్ని ఇచ్చేవి. పాటల మధ్య వ్యాఖ్యాత గళం వినడం కూడా పాటలకంటే మించి మధురంగా అనిపించేది."సంగీత సరితా" అనే కార్యక్రమం ద్వారా శాస్త్రీయ సంగీతానికి అనుబంధంగా రాగాలు, తాళాలు, కళాకారుల పరిచయాలు వినిపించేవి. "హరిదాసుల పద్యాలాపన", "భగవద్గీత ప్రవచనాలు", "వేదార్థ సందేశం" వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తెల్లవారుఝామున మనసును చల్లార్చేవి. అంతే కాదు, "పల్లె బాట" అనే గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం పల్లె ప్రజల సమస్యలు, పథకాలు, పరిష్కారాలను పరిచయం చేస్తూ, గ్రామ జీవితానికి ఓ భాష్యం లాగా వినిపించేది. వ్యవసాయం, నీటి నిర్వహణ, పేదరిక నిర్మూలన, పాడి పంటలు, బావ గారి కబుర్లు వంటి అంశాలను గ్రామీణ శ్రోతలకు చేరువ చేసింది.బాలానందం చిన్నారులకు కథలు, పద్యాలు, శ్లోకాలు, పాటల ద్వారా విజ్ఞానం అందించేది. చిన్నారుల గొంతుకలలో వచ్చే పద్యాలాపనలు మన గుండె తంతులను తాకేవి. "యువ వాణి" వయోజన యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా విశేషాలు, జీవిత మార్గదర్శకాలను అందించేది. "ప్రశ్నోత్తర ప్రాంగణం" విద్యార్థుల చక్కటి ప్రయోజనాల కోసం రూపొందించ బడిన గొప్ప కార్యక్రమం. రాత్రిళ్ళకు "నలుగురితో కలసి" అనే ప్రజా సంబంధ కార్యక్రమం ప్రసారమయ్యేది. ప్రజల ఫోన్లు స్వీకరించి, అధికారుల సమక్షంలో వారి సమస్యలు చర్చించేవారు. ఇది ప్రజల సమస్యలు నేరుగా ప్రభుత్వానికి వినిపించే వేదికగా నిలిచింది.రేడియో నాటకాలు అంటే వినిపించే పాత్రల గొంతులనే కాక, మన ఊహాశక్తిని శ్రద్ధగా కదిలించే అనుభూతి. "పరమార్థ గురువు", "విచిత్ర వివాహం", "నవరసాల పల్లకీ", "కనకదుర్గ కథలు", "తెరపైకి మళ్లిన భూతం" వంటి శబ్ద నాటకాలు ఊహకు రెక్కలుగా మారి వినిపించేవి. ట్యూనింగ్ చేయడం, యాంటెన్నా తిప్పడం, రేడియో ట్యూబులు వేడెక్కినవా చూడడం, స్పీకర్ నుంచి వచ్చే ఓ స్వరం కోసం పరితపించడం – ఇవన్నీ ఒక తరం అనుభవించిన మధుర క్షణాలు. పల్లెలో తపాలా కార్యాలయం వద్ద, పంచాయతీ కార్యాలయం ఎదురుగా పెద్ద స్పీకర్ల ద్వారా ప్రసారాలు వినిపించేవి. అక్కడే ప్రజలు కూర్చుని వార్తలు వింటూ రాజకీయ చర్చలు జరుపుకునే వేదికగా మలుచుకునే వారు. టీ హోటల్స్ దగ్గర "ఆకాశవాణి వార్తలు" వినిపించేవి – అదే చర్చలకు కేంద్ర బిందువు. ఆకాశవాణి అనేది ఒక సాధారణ ప్రసార సంస్థ కాదు. అది సంస్కృతి ప్రసారిణి. అది తల్లి వాక్యం, తండ్రి ఆదేశం, స్నేహితుడి సరదా మాట, గురువు సందేశం అన్నీ కలిసిన గొంతుక. మన బాల్యాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని శ్రవణ పరంగా మలచిన అపురూప ఆణిముత్యం. ఈ డిజిటల్ యుగంలో పాడ్‌కాస్ట్‌లు, ఓటీపీలు వచ్చినా – " ఆకాశవాణి" అన్న వాక్యం వినిపించగానే గుండె కొట్టుకునే స్పందన ఇప్పటికీ ఉంటుంది. ఆ గళం వెనక ఉన్న నిబద్ధత, ఆ కార్యక్రమాల వెనక ఉన్న సామూహిక బాధ్యత, ఆ పాటల వెనక ఉన్న భావోద్వేగాలు – ఇవన్నీ కలిస్తే రేడియో అనుభవం దైవికంగా మారుతుంది. ఓ గళం కూడా మన జీవితాలను మార్చగలదని, ఓ శబ్ద తరంగం కూడా సమాజాన్ని స్పృశించగలదని ...గత తరం, నేటి తరాలకు చెబుతుండాలి. ఆకాశవాణి గళం – అది వినిపించిన ప్రతీసారి మన హృదయాల అలలపై తృప్తి గీతంలా ఊసులేస్తుంది. ఈ గళానికి, ఈ అనుబంధానికి, ఈ జ్ఞాపకానికి మన హృదయ పూర్వక కృతజ్ఞతలు.

# బ్రిటీష్ పాలకులకు సింహా స్వప్నం

భారత స్వాతంత్ర ఉద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆజాద్ గర్వించదగ్గ అసహాయ శూరుడు, అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఆయన "పండిత్‌జీ"గా కూడా పిలువ బడ్డాడు. 1857 తరువాత సాయుధ పోరాటం చేసిన వీరుల్లో మొట్టమొదటి వాడు, దేశ ప్రజల రక్షణ కోసం ధర్మ యుద్ధమే సరైనది గట్టిగా నమ్మినవాడు ఆజాద్. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బాబ్రా గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించాడు. ప్రాథమిక విద్యను సొంత గ్రామం లోనే పూర్తి చేసి, తర్వాత వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించాడు. ఆయన చిన్నప్పటి నుంచి హనుమాన్ భక్తుడిగా ఉండేవాడు. 1919 లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలత చెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికి తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యాడు. విచారణ సందర్భంగా కోర్టులో ఆయనను విచారిస్తున్న బ్రిటిష్ న్యాయాధికారి ఖరేఘాట్‌కు ఆ బాలుడిచ్చిన సమాధానంతో మతి పోయింది. వాస్తవానికి తన పేరు 'ఆజాద్' అని, తన తండ్రి పేరును 'స్వతంత్రం', తన నివాసం 'జైలు' అని చెప్పాడు. "మతిపోయిన ఆ న్యాయాధికారి చిదిమితే పాలుగారే ముఖారవిందు డైన ఆ బాలుడిని చూస్తూ కూడా అధికార దర్పంతో '15 కొరడాల దెబ్బల' శిక్ష ప్రకటించాడు. నరరూప రాక్షసులు కొరడా ఝుళిపిస్తూ ఒక్కొక్క దెబ్బ కొడుతుంటే.. ఆ బాలుని శరీరమంతా రక్తసిక్తమై పోయింది. అయినా ఆ బాలుడు దెబ్బ పడినపుడు వందేమాతరం, భారత్‌మాతాకీ జై అంటున్నాడు. ఈ ధైర్యం చాలా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ రోజు నుండి ఆయన పేరు 'చంద్ర శేఖర్ ఆజాద్' గా మారింది. "సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవ వాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారత దేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందే నని ఆయన బలంగా నిశ్చయించు కున్నాడు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించాడు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గ నిర్దేశకుడిగా మారి పోయాడు. ఆజాద్... 1926లో కకోరీ ట్రైన్ దోపిడీ, అదే సంవత్సరంలో వైశ్రాయి రైలును కాల్చి వేయడం, లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటీష్ వారిపై పగతీర్చు కోవడానికి 1928వ సంవత్సరంలో లాహోర్‌లో జె.పి. సాండర్స్‌ను కాల్చి వేయడం తదితర హింసాత్మక కార్యక్రమాల్లో పాలు పంచు కున్నాడు. ఒకానొక దశలో ఆజాద్ బ్రిటీష్ పోలీసులకు సింహస్వప్నంలా నిలిచారు. పోలీసుల హిట్‌లిస్ట్‌ను తయారు చేసుకున్న ఆయన వారిని చంపేదాకా వదిలి పెట్టలేదు. పదిహేనేళ్ల ప్రాయంలో అరెస్టయిన తరువాత బయటికి వచ్చి పోరాటంలో పాలు పంచుకున్న ఆజాద్... ఆ తరువాత తన మరణం దాకా కూడా ఒక్కసారి కూడా పోలీసులకు చిక్కలేదు. 1931, ఫిబ్రవరి 27వ తేదీన తన ఇద్దరు సహచరులను కలిసేందుకు అలహాబాదు లోని ఆల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టు ముట్టారు. ఆజాద్‌ను లొంగి పోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు ఎదురు తిరిగాడు. వెంబడిస్తున్న పోలీసుల్లో ముగ్గురిని కాల్చి చంపాడు. ఐనా తరుముతూ వస్తున్న పోలీసులకు చిక్కే పరిస్థితి వచ్చింది. ఇక తుపాకీలో ఒకే ఒక్క బుల్లెట్ వుంది. దానితో వాళ్లను మట్టుబెట్ట లేనని తెలుసుకుని, బ్రిటీష్ వారి చేతిలో చనిపోవడం కంటే తనకు తానే ఆత్మత్యాగం చేసుకోవాలను కున్నాడు. వెంటనే తుపాకీని తన తలకు గురిపెట్టి కాల్చుకుని అమరుడయ్యాడు. "నీలో ఉన్నది ఉప్పునీరా? అయితే నీకోసమే బతుకు. కాదూ ఉడుకు రక్తమంటావా? అయితే దేశం కోసం మరణించు. నీ దేహం నిప్పుకణాల కొలిమి అయితే అనుక్షణం నీ ప్రాణాన్ని సంఘానికి సమర్పించు. నీ గుండెకాయ పత్తికాయ అయితే భరత మాతను మరిచిపోయి నీ సుఖమే చూసుకో" – ఇలా రోమాలు నిక్కబొడుచుకునేలా పలికిన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. బతికుండగా బ్రిటీష్ వారు నన్ను పట్టుకోలేరు. వాళ్ళకు అంత దమ్ము లేదు. అని పదే పదే ఆజాద్ అంటుండే వాడు. "నా చావు నా చేతుల్లోనే ఉంది, శత్రువుల చేతుల్లో చావను" అంటూ చిన్ననాడు చేసిన శపథం నిజంచేస్తూ, పోలీసులకు చిక్కక, పిస్తోలుతో పేల్చుకుని స్వతంత్ర జీవిగా అస్తమించాడు. అజాద్ పోరాడిన తీరు భారతదేశ స్వాతంత్ర చరిత్రకే వన్నె తెచ్చిన ఘటన. భారతీయ యువతకు ఒక మహోజ్వల ప్రేరణ, అసమాన ఉదాహరణ. చివరిదాకా ఆజాద్‌ను ప్రాణాలతో పట్టుకోవాలని భావించిన బ్రిటీష్ పోలీసులు సాధ్యంకాక... ఆయన మృత దేహాన్ని స్వాధీనం చేసుకోవాల్సి వచ్చింది. ఆజాద్ ఆత్మత్యాగం ప్రజల్లో మరింత పట్టుదలను పెంచి, దేశభక్తిని రగిల్చింది. పోరాట పథం పట్టేలా ప్రోత్సహించింది. ఆజాద్ మరణించిన అలహాబాదు లోని ప్రయాగ్‌రాజ్ పార్కుకు చంద్రశేఖర్ ఆజాద్ పార్కుగా నామకరణం చేయ బడింది. మరణించే సమయంలో 'ఆజాద్' వద్ద ఉన్న పిస్టల్ అలహాబాద్ మ్యూజియంలో ప్రదర్శించ బడింది. 1988లో భారత ప్రభుత్వం చంద్రశేఖర్ ఆజాద్ ముఖచిత్రంతో తపాలా బిళ్ళను విడుదల చేసింది. 1965లో షహీద్ సినిమాతో ప్రారంభించి పలు భాషలలో ఎన్నో సినిమాలు నిర్మించ బడ్డాయి.

# ఎన్ ఎస్ యు ఐ ఆర్గనైజేషన్ బ్యాన్ చేయాలి

## తెలంగాణ రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ వెంకటేష్

అలంపూర్ జూలై 22వుదయం ప్రతినిధి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ శాఖ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్లో ఎన్ ఎస్ యు ఐ ఒడిస్సా రాష్ట్ర అధ్యక్షుడు ఉదిత్ ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి కో కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి అనుబంధమైన ఎన్ ఎస్ యు ఐ విద్యా సంఘ ఒడిస్సా రాష్ట్ర అధ్యక్షుడు ఉదిత్ ప్రధాన్ చేసిన పనికి యావత్ భారతదేశం సిగ్గుపడుతుందన్నారు. 19 ఏళ్ల అమ్మాయిపై అత్యాచారం చేసిన ఘటనతో భారతదేశం తలదించుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు న్యాయం చేయాల్సిన విద్యార్థి నాయకులే ఈ రోజుల్లో విద్యార్థినిలను లైంగికంగా అత్యాచారం చేయడం సిగ్గుచేటన్నారు. అదే విధంగా ఎన్ ఎస్ యు ఐ ఆర్గనైజేషన్ భారతదేశంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోవు రోజుల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ నగర అధ్యక్షులు శ్రీధర్, సంయుక్త కార్యదర్శి నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకేష్, నగర కమిటీ సభ్యులు రహీం, శ్రీహరి, సద్దాం, నిఖిల్, విజయ్, బలరాం, నరేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందజేసిన బి. కె. ఎస్ నాయకులు



నారాయణపేట టౌన్ జూలై 22(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లాను ఫసల్ బీమా కింద అమలు చేయాలని భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో ఎంపీ డీకే అరుణమ్మకు వినతి పత్రం అందజేశారు. నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించినందుకు బి కే ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం నారాయణపేట జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించిన సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు కేంద్రం ఈ సంవత్సరం అతివృష్టి వల్ల దేశంలోనే 100 జిల్లాల్లో నారాయణపేట,మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ ఉండడం వల్ల కేంద్ర ప్రభుత్వం సర్వే చేసిన సందర్భంగా అందులో నారాయణపేట పేరు ఉండడం వంద కోట్లు రూపాయలు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ మంజూరు చేయించిన సందర్భంగా ప్రత్యేకంగా భారతీయ కిసాన్ సంఘమ్ నారాయణపేట జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతం రైతు పక్షపాతి ఎంపీ రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని కరువుకు వెనకబడిన ప్రాంతమైన నారాయణపేట ను కరువు జిల్లాగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ ప్రాంతంలో కరువు వస్తే వలసలు విపరీతంగా ఇతర రాష్ట్రాలకు రైతులు వలస పోతుంటారు. వారికి ఎంతో మనోధైర్యాన్ని ప్రసాదించినందుకు ఎస్ ఎఫ్ సి చైర్ పర్సన్ డీకే అరుణమ్మకి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, శరణయ్య స్వామి,రంగారెడ్డి, శాసమూల బాలప్ప,మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్,మహిపాల్,బాలచందర్ రెడ్డి, మిస్కిన్ ప్రభు,ఆకుల వెంకటప్ప, గొడుగు లక్ష్మీనారాయణ,అంజప్ప, విశ్వనాథరెడ్డి,కాళేశ్వర మూర్తి,కర్ణ శీను,పాండు, నాగార్జున,ప్రవీణ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల నిర్లక్ష్యంతో లబ్ధిదారులకు సమాచారం లోపం

మహబూబ్‌నగర్, జూలై 22వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ధన్వాడ-మరికల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సరిగ్గా నిర్వహించబడలేదు. అధికారులు, డీలర్లు నిర్లక్ష్యం వహించడంతో సమాచారం సరిగ్గా లభించక, 80 మందికి మాత్రమే పంపిణీ జరగింది.

ఈ విషయంపై ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సిబ్బంది మాధవ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# వీరభద్ర ఆలయంలో లోక కళ్యాణార్థం హోమం పూజలు

మక్తల్, జూలై 22వుదయం ప్రతినిధి): దామరగిద్ద మండల ఆరాధ్య దైవం క్యాతన్ పల్లి శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణార్థం అభిషేకం, హోమ పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం దాతల సహకారం 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఎనిమిది వసతి గృహాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు నారాయణ, పూజారులు, వసతి గృహాల దాతలతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ అక్రమ నీటి వినియోగం పై విద్యార్థులకు అవగాహన కల్పించిన

## బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య






అలంపూర్ జూలై 22 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, సాయి తేజ ఒకేషనల్ కాలేజీలలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య ఆధ్వర్యంలో బనకచర్ల ప్రాజెక్టు, ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ కెసిఆర్ సారథ్యంలో నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని, రాష్ట్రం సాకారమైన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రాంతం పచ్చని పంట పొలాలతో తయారైందని తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు జరుగుతున్నాయని, ఇంత పెద్ద కుట్ర జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రకోణానికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంలో తెలంగాణ విద్యార్థి లోకం ఏకమై గోదావరి నది నుండి బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దోపిడీ చేసే 200 టీఎంసీల నీళ్లను కాపాడు కోవాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చినట్లు తెలిపారు.

గోదావరి, కృష్ణ నదుల యాజమాన్య బోర్డులు, కేంద్ర జల సంఘం అనుమతులు లేకుండా అపెక్స్ కౌన్సిల్లో చర్చలు జరగకుండా ప్రాజెక్ట్ నిర్మించారదని తెలిపారు. కానీ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవేవి లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునరుభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ విద్యార్థి సమాజం మేల్కొని బలకచర్ల ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైపాడు రాజు, వి. రాజు, రాకేష్, సతీష్, నరేష్, రమేష్, రవి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిపై లోక్ సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపి కడియం కావ్య



హనుమకొండ, జూలై 21(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణలో పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి సంబంధించిన పురోగతిని కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో వెల్లడించింది. పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ మంత్రి జితిన్ ప్రసాద్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ వివరణ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం, పెట్టుబడులను ఆకర్షించడం మరియు స్థానికులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం లక్ష్యంగా ఈ కారిడార్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ప్రత్యేకంగా, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం ద్వారా వ్యూహాత్మక ప్రణాళికను అమలు చేస్తూ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టుల స్థితిగతులు, అమలులో ఉన్న కార్యాచరణ ప్రణాళికలను వాటి పురోగతిపై త్వరలో మరింత సమాచారం వెల్లడిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ అభివృద్ధి దేశవ్యాప్తంగా పారిశ్రామిక కనెక్టివిటీని మెరుగుపరచడంలో భాగంగా, భారత ప్రభుత్వ సమగ్ర ఆర్థిక దృక్పథానికి అనుగుణంగా సాగుతోందని మంత్రి వివరించారు. పారిశ్రామిక కారిడార్ల పురోగతిపై కేంద్రం నిరంతరం రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయాన్ని కొనసాగిస్తోందని తెలియజేశారు. ఈ ప్రకటనపై స్పందించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కోసం కేంద్రం సహకారం కొనసాగాలని ఆశించారు. పారిశ్రామిక కారిడార్ల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలతో పాటు, ప్రాంతీయ అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.

# రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ధన్వాడ మండల ,జూలై 22వుదయం ప్రతినిధి): కేంద్రంలోని మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పంపిణీ చేసినారు ఆమె ఈ సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలనుండి పేదలకు రేషన్ కార్డు ఇవ్వకపోవడం సిగ్గుచేటన ఆమె అన్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రతి పేదవారికి అర్హులైన వారికి రేషన్ కార్డు పంపిణీ చేస్తామని చెప్పిన పిలుపుమేరకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ఆమె అన్నారు రేషన్ కార్డ్స్ రానివాళ్లు ఎవరైనా సరే దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంత నిరంతర ప్రక్రియని మరియు ఎవరు కంగారు పడే అవసరం లేదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు డీలర్స్ పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన... ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూలై 22 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో 1 కోటి 80 లక్షలు చర్లపల్లి గ్రామంలో 15 లక్షలతో మోర పల్లి గ్రామంలో 45 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి జగిత్యాల అర్బన్ మండలం అంబర్ పేట్ గ్రామంలో 25 లక్షల నిధులతో హస్నాబాద్ గ్రామంలో 30 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ హస్నాబాద్ గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారుఅంతకుముందు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంతో పాటు గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు పేద ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల పంపిణీ చేయటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు ఒకే విడతలో 24 వేల కోట్ల రుణ మాఫీ దేశంలోనే ఎక్కడా జరగలేదని రైతు భరోసా తో రైతులందరికీ లబ్ది చేకూరిందన్నారు రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లు రామ్మోహన్ శ్రీనివాస్ ఎంపీడీవోలు విజయ లక్ష్మీ రమాదేవి ఎంపీఓ వాసవి రవి బాబు డిఈ మిలింద్ నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం మహేశ్వర్ రావు నారాయణ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి దుమాల రాజ్ కుమార్ కట్ట రాజేందర్ దమ్మ మల్లారెడ్డి బోనగిరి నారాయణ గోడిసెల గంగాధర్ దుమాల తిరుపతి లక్ష్మణ్ రావు వెంకటేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్యుత్యానందన్ మండల సిపిఎం పార్టీ తరఫున ఘన నివాళి.....



చంద్రుగొండ, జూలై 22వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్చుతానందన్ కు సిపిఎం పార్టీ నాయకులు రాయి రాజా అధ్యక్షతన మంగళవారం ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ... కేరళలో సిపిఎం పార్టీ తరఫున సామాజిక వామపక్ష ఉద్యమ అభివృద్ధి కృషి చేశారని, అవినీతి నిర్మూలన, పేద ప్రజల కూలి పెరుగుదలకు, సాఫ్ట్వేర్ రంగాన్ని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేశారని, వి ఎస్ అచ్యుతానందన్ మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు గొప్ప నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ నాయకులు పెద్దిన వేణు, రామడుగు వెంకటాచారి, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, తలారి రాంబాబు, తలారి గిరి, బదుగు రవి, తలారి మధు తదితరులు పాల్గొన్నారు..

# జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆషాడమాసం గోరింటాకు వేడుకలు..


## ముఖ్య అతిథిగా తహసిల్దార్ నీత



మెట్ పల్లి జూలై 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఆషాడమాసం గోరింటాకు సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్పల్లి తహసిల్దార్ నీత సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీప్రసన్న లు ఆషాడ మాసం గోరింటాకు సంబరాల్లో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసిల్దార్ నీత ను కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు శాలువాతో సన్మానించారు పిలవగానే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి తహసిల్దార్ నీత జ్ఞానోదయ విద్యార్థులతో కలిసి ఆషాడమాసం గోరింటాకు సంబరాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు అనంతరం తహసిల్దార్ నీత మాట్లాడుతూ జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులతో గోరింటాకు సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని మహిళలకు విద్యార్థులకు గోరింటాకు విలువ దాని ప్రాధాన్యత తెలుస్తుందని ఇటువంటి కార్యక్రమం చేసిన కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా దినోత్సవ వేడుకలు...



మెట్ పల్లి జూలై 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ జెండా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలు పట్టుకునే విద్యార్థులు లైన్స్ క్లబ్ సభ్యులు వీధులలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ నోట్ బుక్స్ పెన్నులు కంపాక్స్ బాక్సులు పంపిణీ చేశారు

అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మల శ్రీనివాస్ రావు లయన్స్ క్లబ్ ప్రతి సంవత్సరం జాతీయ జెండా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తుందని అలాగే మెట్పల్లి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమంలో ముందుంటుందని గతంలో కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ ఫ్యాన్లు వాటర్ ఫిల్టర్స్ హాస్టల్స్ విద్యార్థులకు బెడ్ షీట్లు వంటివి పంపిణీ కార్యక్రమాలు చేశామని అలాగే విద్యార్థులకు మంగళవారం పెన్నులు కంపాక్స్ బాక్సులు స్టడీ సామాగ్రి అందజేయడం జరిగిందని ర్యాలీగా గ్రామ వీధులలో తిరంగా యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మల శ్రీనివాస్ రావు కార్యదర్శి జైపాల్ రెడ్డి కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ జోనల్ చైర్మన్ పోలీస్ శ్రీనివాస్ మర్రి భాస్కర్ ఇల్లెందుల శ్రీనివాస్ దొంతుల ఆంజనేయులు బొమ్మల శివ అల్రౌండర్ గంగాధర్ లైన్స్ క్లబ్ సభ్యులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## లీజు అగ్రిమెంట్ ముగిసిన స్థలాన్ని ఖాళీ చేయకుండా బెదిరింపు...




కోరుట్ల జూలై 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పాత బస్టాండ్ లో గల శ్రీ రాజరాశ్వర పెట్రోల్ బంక్ లీజు అగ్రిమెంట్ ముగిసిన స్థలాన్ని ఖాళీ చేయకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారంటూ బాధితుడు స్థల యజమాని ధర్నాకు దిగాడు ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ లీజు అగ్రిమెంట్ ముగిసిన స్థలాన్ని ఖాళీ చేయకుండా బెదిరింపులకు గురి చేస్తున్నాడని వెంటనే స్థలాన్ని ఖాళీ చేయాలంటూ ధర్నా చేపట్టినట్లు తెలిపారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల జూలై 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ కోరుట్ల మండలానికి సంబంధించిన 4 లక్షల 56 వేల 500 రూపాయల విలువ గల 24 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తోపాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు నాయకులు పహిం మురళి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## సులభ పద్ధతిలో విద్యార్థులకు విద్యా బోధన...

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గడ్డం సంధ్యారాణి సంధ్యారాణి కి వెల్లువెత్తుతున్న అభినందలు



కోరుట్ల జూలై 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు పని చేస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన గడ్డం సంధ్యారాణి విద్యార్థులకు అర్థం అయ్యేలా సులభ మార్గం ద్వారా విద్యా బోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ అందరి మన్ననలు పొందుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పేరు సంపాదించుకుంటున్న గడ్డం సంధ్యారాణి ని పలువురు అభినందనలు తేయజేస్తున్నారు

## జూనియర్ కాలేజీలో మౌలిక వసతుల కోసం ఆర్థిక సహాయం... ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి/ తిరుమలగిరి, జూలై 22, (వుదయం ప్రతినిధి):సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కి మౌలిక సదుపాయాల కోసం తన సొంతంగా రూ 50,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా నాయకులు, మండల పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

కూకట్‌పల్లి, జూలై 22వుదయం (ప్రతినిధి): కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ కాలనీ 7వ ఫేజ్ నుంచి నెక్సస్ మాల్ చౌరస్తా వరకు సర్వీస్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మంగళవారం అధికారులను ఆదేశించారు.

హౌసింగ్ బోర్డ్, జిహెచ్ఎంసి, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు, జిహెచ్ఎంసి ఈఈ, డిఈ, ఏఈ, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ సంఘ సభ్యులు...



కోరుట్ల జూలై 22 (వుదయం ప్రతినిధి) వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు లు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం దుంపడా గ్రామంలో గల పెద్దమ్మ టెంపుల్ డెవలప్మెంట్ కు ఎండోమెంట్ ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఆది శ్రీనివాస్ తప్పకుండా నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ముదిరాజ్ సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు

## నాగల్ గిద్దలో నాసిరకంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం

నారాయణఖేడ్, జూలై 22వుదయం (ప్రతినిధి): నాగల్ గిద్ద మండల కేంద్రం నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నాసిరకంగా ఉందని అక్కడికి వచ్చిన ప్రజలు వాపోతున్నారు. గత రెండు నెలలుగా బేస్మెంట్ కోసం గుంతలు తవ్వి వారం రోజుల కిందనే ఆరు పిల్లర్లతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ బిస్మిట్ చేసిన వారం రోజులకే కూలిపోయింది. ఇక్కడ పనిచేస్తున్న మేస్త్రి నిర్లక్ష్యం, అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఇలా జరిగిందని ప్రజలు వాపోతున్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు

కామారెడ్డి, జూలై 22వుదయం (ప్రతినిధి): కామారెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు అపర్ణ దోమకొండలో మంగళవారం ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. మండలంలో రైతులకు సరిపడా యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లో అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు సరైన మోతాదులో యూరియా వాడాలని సూచించారు. మోతాదుకు మించి యూరియా వాడటం వలన చీడ పీడలు ఆకర్షించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మణిదీపిక, ముత్యంపేట సొసైటీ చైర్మన్ తిరుపతి గౌడ్ ఉన్నారు.

## .స్పెషల్ డ్రైవ్ ద్వారా 150 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ

ఎల్లారెడ్డి, జూలై 22వుదయం (ప్రతినిధి): సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన పడొద్దని సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరీకి గురైన 150 మొబైల్ ఫోన్లను ( సుమారు 25 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుందని వెల్లడించారు.

## భారీ వర్షంతో అడవి లింగాల చెక్ డ్యామ్ కు జలకళ

జుక్కల్, జూలై 22వుదయం (ప్రతినిధి):ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల్ –పోసాని పల్లికి సంబదించిన వాగులపై కట్టిన చెక్ డ్యాంలు రాత్రి కురిసిన వర్షానికి జలకళ ను సంతరించుకున్నాయి. మంగలవరం ఉదయం ఈ చెక్ డ్యాంలో కొత్త నీరు పరుగులు తీస్తుంది. దీంతో ఆయకట్టు రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఎల్లారెడ్డి మండలంలోని మాచపూర్ లో 4. 3మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది.

## లింగంపేట్ మండలంలో 42. 5 మిల్లిమీటర్ల అత్యధిక వర్షపాతం

బాన్సువాడ, జూలై 22వుదయం (ప్రతినిధి):కామారెడ్డి జిల్లాలో రాత్రి పలు మండలాల్లో భారీ వర్షా పాతం నమోదైంది. కలెక్టరెట్ నుండి మంగళవారం విడుదల చేసిన వర్షపాతం నమోదు వివరాల్లోకి జిల్లాలోనే లింగంపేట్ మండలంలో 45. 5మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. పిట్లంలో 31. 0మిల్లిమీటర్లు, నిజాంసాగర్ లో 27. 3మిల్లి మీటర్లు, పెద్దకొడప్గల్ 17మిల్లిమీటర్లు, బీబీపేట్ 13మిల్లిమీటర్లు నమోదైంది. బిచ్కుంద, జుక్కల్ మండలాల్లో వర్షపాతం 0 నమోదు కావడం గమనార్హం.

## సీతాయిగూడెం గ్రామంలో ఆరోగ్య శిభిరం





అన్నపురెడ్డిపల్లి జూలై 22:( వుదయం ప్రతినిధి) ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది వైద్య సిబ్బంది గ్రామం లో తిరుగుతూ ఇంట్లో నిల్వ ఉన్న నీటిలో దోమ లార్వాల పెరిగి ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ మలేరియా వచ్చే అవకాశం ఉందని ప్రతి ఇంట్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించడం జరిగినది ప్రతి ఒక్కరు తమ ఇంటిలోని పాత్రలలో వాడని తొట్లలో పగిలిన గిన్నెలో కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా తొలగించుకోవాలని తెలియజేయడమైనది మన ఇంటి పరిసరాల శుభ్రత కుటుంబ ఆరోగ్యానికి మూలము అని తెలియజేశారు. ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు చేసి సాధారణ కాన్పులు చేస్తారని ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం అలాగే ప్రతి గురువారం అమ్మ కోసం ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని మహిళలు అందరు రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు మధుమేహం, రక్తపోటు మందులు వాడేవారు ప్రతి నెల క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని అలాగే మందులు క్రమం తప్పకుండా వాడుకోవాలని తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవలో భాగంగా అన్ని రకాల రక్త పరీక్షలు %ూఎజ% ఎర్రగుంట నందు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక. %మీూవూ% హరిక, ఆరోగ్య కార్యకర్తలు భవాని, హెల్త్ అసిస్టెంట్ రామదాను, ఆశా, కార్యకర్తలు నారాయణమ్మ,పద్మ వెంకటలక్ష్మి పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే మట్టా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.



సత్తుపల్లి జూలై 22 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం లోని సిద్దారం గ్రామం లో కాంగ్రెస్ నాయకులు గోళ్లమూడి మధు, కొండా వినయ్, గోళ్లమూడి కృష్ణయ్య ఆధ్వర్యంలో సుమారుగా 100 మంది కార్యకర్తలు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ సిద్ధారం గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగళ్ల నరసింహ రావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, కిన్నెర రాంబాబు, రామకృష్ణ, సాయి, ప్రసాద్, నాగు, రవి, నరసింహ రావు (బుస్సు,) కిరణ్, బాలకృష్ణ, మోరంపూడి గోపాల కృష్ణ, మరిడి రామారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే వారిని పార్టీ పెద్దలు గుర్తించాలి

– జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు "వడ్లకొండ పరమేష్"



తుంగతుర్తి, జూలై 22, (వుదయం ప్రతినిధి): తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోనితిరుమలగిరి మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే మందుల సామేలు క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గ నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసిసి సెక్రెటరీ, ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేష్ .. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న మాకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించాలని సంపత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నందున కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆలోచన చేసి సముచిత స్థానం కల్పించి కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు సేవ చేసేందుకు మరింత అవకాశం కల్పించాలని జిల్లా ఇన్చార్జ్ సంపత్ కుమార్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వడ్లకొండ ప్రామిస్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో నేషనల్ ఫ్లాగ్ డే...




కోరుట్ల జూలై 22 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే సందర్భంగా స్థానిక టీచర్స్ క్లబ్ రోడ్ లోపల లిటిల్ జీనియస్ హై స్కూల్ ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ పతాకం ప్రాముఖ్యత దేశభక్తి విలువల గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు తమ బావా చాలానే గీతాల ద్వారా ప్రసంగాల ద్వారా చక్కగా ప్రదర్శించారు

ఈ సందర్భంగా మిలటరీలో సేవలందించిన సైనికులను సన్మానించారు వీరు దేశ రక్షణకు అందించిన సేవల పట్ల కృతజ్ఞతగా క్లబ్ తరపున శాలువాతో సత్కరించి సన్మానించారు అనంతరం పోతాని ప్రవీణ్ కుమార్ రాధాకృష్ణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ జాతీయ పతాకం ప్రాముఖ్యతను దేశం పట్ల మన బాధ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఏలేటి లక్ష్మారెడ్డి కోశాధికారి నల్ల గంగాధర్ సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ రీజినల్ చైర్మన్ లయన్ గుంటుక సురేష్ బాబు లయన్ దండంరాజ్ స్వరాజ్ లయన్ బండి మహదేవ్ లయన్ నరేంద్ర లయన్ బెజ్జంకి శ్రీనివాస్ రావు లయన్ కళ్లెం గంగారెడ్డి లయన్ కుబేర రాజేంద్రప్రసాద్ ఎక్స్ సర్వీస్మెన్ మచ్చ ప్రవీణ్ లిటిల్ జీనియస్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కథలాపూర్ మండల కేంద్రంలో రైతుల ధర్నా..

నీటిని విడుదల చేయాలంటూ డిమాండ్...



కోరుట్ల జూలై 22 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో మండలంలో సాగునీటి కోసం రైతులు రోడ్డు పైకి వచ్చి ధర్నా చేపట్టారు తమ పంటలకు ప్రధాన ఆధారమైన వరద కాలువ పూర్తిగా ఎండిపోవడంతో రైతులు నిరసనకు దిగారు కాలేశ్వరం ప్రాజెక్టు రివర్స్ పంపిన ద్వారా వరద కాలువలోకి నీటిని వదలాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు ఇప్పటికీ వరి పంటకు సిద్ధం చేసిన నారు ముదిరిందన్నారు మరోవైపు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వర్షాధారిత పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు నేపథ్యంలో పంటలు కాపాడుకునేందుకు రోడ్డుపై నిరసన చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు రోడ్డుపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ లు సంఘీభావం ప్రకటించక స్థానిక నాయకులు రైతులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని రైతులకు నచ్చజెప్పి పంపించారు

## వసతి గృహాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్రాగునీటి వసతి. నాణ్యమైన సరుకులను ఉండే విధంగా చూడడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో విరివిగా మొక్కలు నాటాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు.




రంగారెడ్డి జిల్లా జూలై 22వుదయం (ప్రతినిధి): మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వసతి గృహాలలో మౌలికసదుపాయాలు, గురుకుల పాఠశాలల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, వనమహెూత్సవంపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రత్యేక అధికారులుతప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతీ గృహాలు, గురుకులవిద్యాలయాలలో మౌలిక వసతులు, సరైన త్రాగునీటి వసతిని, నాణ్యమైన సరుకులుఅందుతున్నాయో లేదో తెలుసుకుని, ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని,అదే విధంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా అధికారులే బాధ్యతవహించాలని ఆయన అన్నారు. కిచెన్ ను వారానికి ఒకసారి శుభ్ర పరుచుకోవాలనిఅన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడంజరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని బట్టి చెల్లించాల్సిన డబ్బులను లబ్ధిదారులకువెంటనే అందజేయాలన్నారు. ఎక్కడైనా ఇసుక సమస్య వస్తే ఆయా మండలాలలోనిఅధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. వన మహెూత్సవంలో భాగంగాశాఖల వారిగా ఇచ్చిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని అయన అన్నారు.

పాఠశాలు, కళాశాలల్లో వంద శాతం. మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పెద్ద మొత్తంలో ఈత మొక్కలను పెంచేందుకు సంబంధిత అధికారులుచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్ఓ సంగీత,పీడీ హౌసింగ్ హనుమంతు నాయక్, డీపీఓ సురేష్ మోహన్, ఉద్యానవన శాఖ అధికారిసురేష్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, డీఈఓ సుశీందర్రావు, బీసీ సంక్షేమఅధికారి కేశూరాం, ఎస్సీ సంక్షేమ అధికారి రామారావు, గిరిజన సంక్షేమ అధికారి రామావేశ్వరి. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు...

**రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు...**
**విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన...**
**భూ భారతి చట్టం అమలు రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ పై రివ్యూ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





జగిత్యాల జూలై 22 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో నిర్వహించిన రెవెన్యూ సంస్థలు ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం సచివాలయం నుంచి భూ భారతి చట్టం అమలు రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సీఎస్ కే రామకృష్ణా రావు లతో కలిసి రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంత వరకు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి భూ సమస్యల పై 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని 4 క్యాటగరిలలో విభజించి వాటిని నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లక్షల మంది పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలకు పంపుతారని అక్కడ జరిగే చిన్న చిన్న సంఘటనల కారణంగా ప్రభుత్వంపై విశ్వాసం తగ్గే ప్రమాదం ఉన్నదని అప్రమత్తంగా ఉండాలన్నారు రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు భోజనం అందించే అంశంలో ప్రభుత్వం జారీ చేసిన కామన్ డైట్ మెన్యూ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని మంత్రి ఆదేశించారు ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో ఉపాధి హామీ ద్వారా తొలగించాలని మంత్రి ఆదేశించారు పాఠశాలల్లో ఎక్కడ పాములు వచ్చే అవకాశం లేకుండా చూడాలన్నారు పాఠశాలలో త్రాగునీటి సరఫరా సరిగా ఉండేలా చూడాలని నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా అధికారులు రెగ్యులర్ గా రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేస్తూ విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు ప్రతిరోజు విద్యార్థులకు అందించే డైట్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు సీఎస్ కే రామ కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు రాష్ట్రంలో ఎక్కడా కూడా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని హాస్టల్స్ లో ఉన్న ఆహార పదార్థాల నాణ్యత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్ జివాకర్ రెడ్డి శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగలను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటాం

**సిఐటియు హెచ్చరిక**



కాజీపేట, జూలై 21(వుదయం జిల్లా ప్రతినిధి) : కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న ఈ ప్రాంత ప్రజలకు అందులో ఉద్యోగ అవకాశాలు స్థానికులకు ఇవ్వాలని వీటిని ప్రైవేట్ సంస్థల కప్పగిస్తే సిఐటియు అడ్డుకుంటుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మండల కార్యదర్శి బోట్ల చక్రపాణి, కారు ఉపేందర్లు హెచ్చరించారు ఈరోజు స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... డిసెంబర్ 1 నుండి రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మరమత్తులు పనులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని దానిని వెంటనే ఉపసంహరించుకొని కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలోనే నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేయడం ఫలితంగా వచ్చినటువంటి ఈ ఫ్యాక్టరీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు భూ నిర్వాసితులతో పాటు స్థానికంగా ఉన్న వారికి ఇవ్వకపోతే సిఐటియు చూస్తూ ఊరుకోదని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించాలని లేనియెడల సిఐటియు మరియు ఇతర సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉంటాయని వారి హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జంపాల రమేష్, ఏ జాన్ , రాజు,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి కొండా సురేఖ, శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.**




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా , జూలై 22(వుదయం ప్రతినిధి): మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా...గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్ స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కెన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా జూలై 22వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి (8వ తరగతి) జ్వరంతో, బి. రేవతి (6వ తరగతి) టాన్సిలైటిస్ తో కూడిన జ్వరం తో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వీరితోపాటు మరి కొంత మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగా కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న వైద్య సేవలను ఎ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్,సూపరిండెంట్ హరిశ్చంద్రారెడ్డి ,ఆర్. ఎం. ఓ. శ్రీధర్, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుమ్మర్ల శ్రావణమాసం తొలి బోనాల జాతర కరపత్రం విడుదల

**గ్రామాలలో శ్రావణమాసం బోనాలకు ఎంతో ప్రత్యేకత ఉంది**
**శ్రావణమాసం బోనాలు అనేది భారతదేశంలోనే తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు జరుపుకునే సంప్రదాయ హిందూ పండగ**
**గ్రామదేవతలకు మనం అందరం చేయి చేయి కలిపి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ఐక్యమత్యంతో తొలి బోనం సమర్పిద్దాం**
**తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం కోశాధికారి ఆమంచి రాజలింగం**
**బోనాల జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ ఏడుకొండల సత్యవతి వెంకటేశం**





నల్గొండ జులై 22(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా కనకల్ మండలం, ధర్వేశిపురం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం లో కుమ్మర్ల శ్రావణమాసం తొలి బోనాల జాతర "తెలంగాణ రాష్ట్ర కుమార సంగం నల్గొండ జిల్లా" ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల గురించి మంగళవారం శ్రావణమాసం తొలి బోనాల జాతర ఉత్సవ చైర్మన్ ఏడుకొండల సత్యవతి వెంకటేశం, వైస్ చైర్మన్ గంగాధరి వెంకటేశ్వర్లు, రాదారపు బిక్షపతి లు అమ్మవారి గుడి వెనకాల ఉన్న సదాశివ ఫంక్షన్ హాల్ లో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం హాజరై కుమ్మర్ల శ్రావణమాసం తొలి బోనాల జాతర కరపత్రం విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో ఆషాడం లో జరిగే తొలి బోనం కుమ్మర్ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆ యొక్క గ్రామ దేవతలు అమ్మవారి తొలి బోనం సమర్పించి రాష్ట్ర ప్రజలంతా మంచి ఆరోగ్యంతో, వ్యాధుల, నుండి రక్షణ పొంది సంతోషంగా ఉండాలని, వర్షాలు పండి పాడి పంటలు మంచిగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అదే ఆలోచనలతో శ్రావణమాసంలో తొలి బోనం కుమ్మర్ల ఆధ్వర్యంలో ధర్వేశిపురం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ఈనెల 27న ఆదివారం ఉదయం 10 గంటలకు కుమ్మర్ల ఆధ్వర్యంలో తొలి బోన కార్యక్రమం సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కుమ్మర్లంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో కుటుంబ సమేతంగా పాల్గొని శ్రావణమాసం తొలి బోనాల జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు దొమ్మాటి అంజయ్య, నిమ్మనగోటి లింగయ్య, కాసర్ల వెంకటేశ్వర్లు, రాధారపు విజయలక్ష్మి, తెలంగాణ కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి సతీష్, తాడూరి చంద్రం, నిమ్మనకోటి శ్యాం, ఎలిజాల వెంకన్న, చిట్టిమల్ల ఆంజనేయులు, సిలువేరు సత్తయ్య, నిమ్మనగోటి వెంకన్న, మలికంటి వెంకటయ్య, తోటపల్లి కిరణ్, ఏరుకొండ రాము, ఆమంచి విజయ్ కుమార్, నీలకంఠం యాదగిరి, శంకరయ్య, బిక్షం, నీలకంఠం కృష్ణ, కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే జారె**





దమ్మపేట, జూలై 22వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేసే గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం దమ్మపేట మండలంలో రూ. 8.42 కోట్ల విలువైన బీటీ రోడ్ల అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు గిరిజన గ్రామాల మధ్య కనెక్టివిటీ మెరుగుపరిచే ఈ రోడ్లు ప్రజల రాకపోకలకు చాలా ఉపయోగకరంగా మారనున్నాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం వారి అవసరాలను తీర్చడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తూ నియోజకవర్గంలో బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి పల్లె ప్రజలకు ప్రయాణాలను మెరుగు పరుస్తుందన్నారు అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీంద్రరెడ్డి, ఎంపీఓ రామారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ సాగర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మాల మహానాడు సాగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటేశ్వర్లు

నాగార్జునసాగర్, జూలై 22వుదయం ప్రతినిధి): మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య ఆదేశాల మేరకు, హాలియా గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మదారిగూడెం గ్రామానికి చెందిన రువ్వ వెంకటేశ్వర్లును నాగార్జునసాగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించి నియమపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో సంతకాల సేకరణ

జహీరాబాద్, జూలై 22వుదయం ప్రతినిధి): సంగారెడ్డిలో పాస్ పోర్ట్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని పాత బస్టాండ్ వద్ద మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ మెదక్, సిద్దిపేటలో పోర్టు కేంద్రం ఉన్న సంగారెడ్డిలో ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ యాదవ్, అన్వర్, కృపానిది, సంతోష్ భాష, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తహసిల్దార్ నీత



మెట్ పల్లి జూలై 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేత మంగళవారం మెట్పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు

## సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

షాద్‌నగర్, జూలై 22వుదయం ప్రతినిధి): షాద్ నగర్ మున్సిపాలిటీలో ఫస్ట్ వార్డును ఫస్ట్ క్లాస్ గా సౌకర్యాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో రూ. 1. 62 కోట్ల నిధుల అభివృద్ధితో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర స్థానిక నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.

## కోల్ మూమెంట్ ఈడీగా వెంకన్న బాధ్యతలు స్వీకరణ

భద్రాచలం,జూలై 22వుదయం ప్రతినిధి): సింగరేణి కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బి. వెంకన్న బాధ్యతలు చేపట్టారు. 2010 బ్యాచ్ కు చెందిన వెంకన్న మూడేళ్ల పాటు డిప్యుటేషన్ పై ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు హైదరాబాద్లో బాధ్యతలు స్వీకరించాక సీఎండీ ఎన్. బలరామ్ ను కలిశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ. సింగరేణి సంస్థలో ఏటా సుమారు 700 లక్షల టన్నుల బొగ్గు రవాణా అవుతుందని, ఇందులో అధిక భాగం రైల్వే ద్వారానే సరఫరా చేస్తామని తెలిపారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో జూశీర్ంజూశీర్ంజూశీర్ం

సంగారెడ్డి, జూలై 22వుదయం ప్రతినిధి): భువనేశ్వర్ లో అత్యాచారం చేసిన ఎన్ఎస్ యుఐ నాయకున్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ ముందు ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఎన్ఎస్ యుఐ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకాష్ మాట్లాడుతూ.. అత్యాచారం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# సాయి జీనియస్ హై స్కూల్లో జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు.

**–జాతీయ జెండా ప్రాముఖ్యతను విద్యార్థుల వివరించిన పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్**





కోరుట్ల జూలై 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భీముని దుబ్బలో గల సాయి జీనియస్ హైస్కూల్లో జూలై 22 భారత జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని తేదీ 22 7 1947 న రాజ్యాంగం ఆమోదించింది మన తిరంగా (మూడు రంగుల) జెండా ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు జాతీయం పతాకాన్ని పింగళి వెంకయ్య రూపొందించాలని దీనిలో మూడు రంగులు మధ్యలో అశోక చక్రం యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఉపన్యాస వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌకి రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ జార్జ్-CBSE లో వన మహోత్సవ వేడుకలు



కరీంనగర్ 22(వుదయం ప్రతినిధి): కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE) లో వన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌశ్ ఆలం విచ్చేసి మొక్కను నాటి వన మహోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మానవుల మనుగడకు చెట్లు అతి ముఖ్యమైనవని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వనంలా పెంచాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు ప్రతి ఒక్కరూ చెట్లను కాపాడాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని న్నారు. అనంతరం విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు బాలికల సంరక్షణ అంశాల పైన పోలీస్ సిబ్బంది పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చు అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ గ్రామీణ సిఐ ఏ. నిరంజన్ రెడ్డి , మాదకద్రవ్యాల నిరోధక శాఖ సీఐ పుల్లయ్య

## వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేట్ పోస్టులు ఇవ్వాలని ఎంపీడీవోకు ఎమ్మార్వో కు వినతిపత్రం అధ్యక్షుడు పోలే లక్ష్మయ్య అందజేశారు



ఊర్కొండన్యూస్ 22 (వుదయం ప్రతినిధి): వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని ఈరోజు ఊర్కొండ మండల్ MRO మరియు MPDO వినతి పత్రం ఇవ్వడం జరిగింది వికలాంగుల హక్కుల చట్టం 2016 మరియు ఐక్యరాజ్యసమితి చట్టంలోని మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్ పురపాలక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్ వంటి స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవులు అర్హులైన వికలాంగులకు నియమించాలి మరియు ఇతర రాష్ట్రాలలో రాజస్థాన్ తమిళనాడు చతిస్గడ్ రాష్ట్రాల మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించాలి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న తక్షణమే ఈ నిర్ణయం తీసుకోవాలని వికలాంగులకు న్యాయం చేయాలి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మాడుగుల రవి ఉర్కొండ మండల అధ్యక్షుడు పోలే లక్ష్మయ్య శాంతయ్య పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని సన్మానించిన నిదానపురం కాంగ్రెస్ నాయకులు



మధిర జూలై 22 (వుదయం ప్రతినిధి) మధిర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మధిర మండలం నిధానపురం గ్రామానికి గాను ఎస్సీ స్లబ్ ప్లాన్ క్రింద 88 లక్షలు మంజూరు చేసినందుకు గాను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండా వీరారెడ్డి, మాజీ సర్పంచ్ బాధా కృష్ణారెడ్డి, మండల మాజీ కో-అప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని సన్మానించడం జరిగింది. గ్రామం లోని ఈ బీసీ కాలనీ లో 3వ అంగన్వాడీ సెంటర్,ఎస్సీ కాలనీ లో కమ్యూనిటీ హాల్, నిధానపురం గ్రామం నుండి విజయవాడ వైపు వెళ్లే ఊరు ముందు గల బ్రిడ్జి నిర్మాణం కొరకు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రం అందజేశారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



జయశంకర్ భూపాలపల్లి జులై 22(వుదయం ప్రతినిధి) ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత అన్నారు మంగళవారం కాళేశ్వరంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ తోపాటు మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్టి గర్ల్స్ హాస్టల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థినిలకు ఆరోగ్యకరమైన జీవితంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ ఆరోగ్యకరంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు దోమల లార్వా,దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవసిన జాగ్రత్త ల గురించి డెమో నిర్వహించి,హెల్త్ ఎడ్యుకేషన్, హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి వివరించారు ఈ వర్ష కాలంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, తదితర వ్యాదులు రాకుండా ఉండేందుకు దోమలు పెరగకుండా అరికట్టాలి అని అన్నారు దోమలు నిల్వ నీటిలో, కొబ్బరిబొండాలు, పూల కుండీలు,తెరిచి ఉంచిన నీటి పాత్రలు, టైర్ లలో గుడ్లు పెట్టి దోమలు వృద్ధి చెందుతాయని కావున పరిసరాల పరిశుభ్రత పాటించి నీటి పాత్రల పై మూతలు పెట్టుకొని, పనికిరాని వస్తువులు తొలగించి నీటి నిల్వలు లేకుండా చూడాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపులలో డాక్టర్ దీప్తి డాక్టర్ వినయ్,పి హెచ్ ఎన్ నీరజ, హెల్త్ సూపర్ వైజర్ సమ్మ్మ, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, యల్ టీ శ్రీనివాస్, వార్డెన్ సరిత,ఏ ఎన్ యం లు హేమలత, వెంకటమ్మ, రాజమణి ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా దాశరథి జయంతి వేడుకలు



లక్షెట్టిపేట, జూలై 22 (వుదయం ప్రతినిధి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మహాత్మా సంతోష్ దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...దాశరథి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తన కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు, హిందీ ఇంగ్లీష్ విభాగాల అధ్యక్షులు తన్నీరు సురేష్, సంతోష్ కుమార్ , రాజ్ కుమార్ లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులు భవితరాలకు మార్గదర్శకులు



నారాయణపేట టౌన్ జూలై 22(వుదయం ప్రతినిధి) నేటి విద్యార్థులు భావితరాలకు మార్గ దర్శకులని చదువు తోపాటు ఆట పాటలను స్ఫూర్తిగా తీసుకొని దేశ సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడాలని లయన్ కృపా కర్ రెడ్డి అన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ నారాయణపేట టౌన్ అధ్యక్షుడు లయన్ కోన వెంకటేష్ జన్మదినం సందర్భంగా మండలంలోని అప్పిరెడ్డి పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ టౌన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రామాంజనేయులు, మహేష్ కుమార్, కార్యదర్శి, వెంకటేష్ సంజీవ రెడ్డి. పాఠశాల ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ కోన వెంకటేష్, క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 24 నుంచి పలు రైళ్లు రద్దు



బెల్లంపల్లి, జులై22 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా వాసులకు ముఖ్య గమనిక. జూలై 24 నుండి 27 వరకు నాన్-ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా కాజీపేట-బల్లార్షా మార్గంలోని పలు రైళ్లు రద్దు అయ్యాయి. కరీంనగర్-సిర్పూర్, భద్రాచలం మెమూ, రామగిరి ఎక్స్ప్రెస్, కాగజ్నగర్ సూపర్ ఫాస్ట్, హైదరాబాద్-బీదర్ ఇంటర్సిటీ రైళ్లు ఈ తేదీల్లో రద్దు కాగా, కొన్ని రైళ్లు పాక్షికంగా రద్దు చేశారు.

# ఖానాపూర్ ఎఫ్డీఓగా బాధ్యతలు చేపట్టిన కోరుట్ల శివ కుమార్




ఖానాపూర్, జూలై 22(వుదయం విలేకరి) నియోజకవర్గం,ఖానాపూర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ గా జన్నారం మండలానికి చెందిన కోరుట్ల శివకుమార్ బాధ్యతలు చేపట్టారు. జన్నారంలోని మేదరివాడకు చెందిన ఆయన అటవీ శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, చెన్నూర్ ప్రాంతాల్లో ఎస్ఆర్వోగా విధులు నిర్వహించారు. తాజాగా పదోన్నతిపై ఖానాపూర్ ఎఫ్ డి ఓ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎఫ్డిఓ కు పలువురు రేంజ్ అధికారులు పుష్పగుచ్ఛమందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడకు అడవులు, వన్యప్రాణులు ముఖ్యమైనవని, పర్యావరణాన్ని కాపాడుకుందామని సూచించారు. అక్రమ కలప రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు.

# దొంగతనం కేసును చేధించిన పోలీసులు

**–అయిజ ఎస్ఐ ని అభినందించిన జిల్లా ఎస్పీ**

గద్వాల జూలై 22 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో అయిజ మండల కేంద్రంలోని జయలక్ష్మి ఏజెన్సీ నందు ఈనెల 11 న 18 లక్షల విలువ గల సిగరెట్లు దొంగతనం అయ్యిందని అయిజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి కేసును పోలీసులు చేదించారు. కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సిగరెట్ల దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి 15 లక్షల విలువ గల సిగరెట్లను, రెండు మొబైల్ ఫోన్లను, ఒక మారుతి వ్యానును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. సిగరెట్ల దొంగతనం కేసులో ముగ్గురు దొంగతనానికి పాల్పడగా ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు, ఒకరు పరారిలో ఉన్నట్టు తెలిపారు. కేసును త్వరితగతిన చేధించిన అయిజ ఎస్ఐ శ్రీనివాస రావు ని పోలీసులను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మొగలయ్య, శాంతి నగర్ సి ఐ.టాటా బాబు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ పనులు నర్సరీలను. బాల్యలోక్య తండాలో ప్రాథమికపాఠశాల పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య

ఊర్కొండ న్యూస్ 22 (వుదయం ప్రతినిధి): ఊర్కొండ మండలం ఈరోజు ముచర్లపల్లి, బాల్యలోక్య తాండా, జగబోయినపల్లి గ్రామాలను సందర్శించి నర్సరీలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ముచర్లపల్లి గ్రామంలో జరుగుచున్న ప్లాంటేషన్ పనులను పరిశీలించడం, బాల్యలోక్య తాండా ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయ హాజరును పరిశీలించడం, విద్యార్థులకు అందిస్తున్న అభ్యాసన విధానం, వారి నైపుణ్యం, మధ్యాహ్నం భోజనం వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడగా, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయునిపై ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈ సందర్శనలో శ్రీ



లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహా, ఏపిఓ, శ్రీ వాసుదేవ్, టి. ఏ., శ్రీ బాలస్వామీ, శ్రీ మహేష్, శ్రీ హరికృష్ణ పంచాయతీ కార్యదర్శులు, శ్రీ మల్లయ్య, శ్రీ ఆంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొనడం జరిగింది.

## అనర్హుల స్థానంలో అర్హులకు ఇల్లు కేటాయించాలి :మడుపల్లి గోపాలరావు,సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి.

మధిర జూలై 22 (వుదయం ప్రతినిధి) మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హుల స్థానంలో అర్హులకు స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలకు అనుగుణంగాఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయలేదని, గ్రామాల్లో ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం వికలాంగులకు వంటరి మహిళలు వితంతువులు రేకుల షెడ్ లో నివాసం ఉండే వారికి అర్ధ ఇండ్లలో ఉండే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా పొలాలు పక్కా ఇల్లు ప్రభుత్వ ఉద్యోగులు గత ప్రభుత్వంలో ఇల్లు పొందిన వారు కి ఇల్లు మంజూరు చేయడం జరిగింది వెంటనే




విచారించి వారి కి కేటాయించిన ఇళ్లను అర్హులైన పేదలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు మందా సైదులు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, బాజినేని వెంకట నరసయ్య, అంగడాల అమరయ్య, బడిత్యలాలు వైకుంఠపు వెంకటేశ్వరరావు, తేజావత్ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు మాస్ లైన్ మద్దతు

**–సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్**

నారాయణపేట జూలై 22(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ దగ్గర జరుగుతున్న భూ నిర్వాసితుల దీక్షలకు సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ పూర్తి మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ ఇప్పుడున్న మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ఈ జిల్లాకు చెందిన మంత్రి వాకిటి శ్రీహరి స్పందించాలని బహిరంగ మార్కెట్ ధరలకనుగుణంగా న్యాయమైన పరిహారం అందించే విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడాలని కోరారు. ముఖ్యమంత్రి కూడా తన సొంత నియోజకవర్గంలో భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలన్నారు. రింగ్ రోడ్డుకు, నేషనల్ హైవే లకు ఖమ్మం , భువనగిరి, సంగారెడ్డి జిల్లాలో 50 లక్షలు 60 లక్షల మేర పరిహారం అందిస్తుంటే సీఎం సొంత నియోజకవర్గంలో కేవలం 14 లక్షలు పరిహారం అని ప్రకటించడం సరైంది కాదన్నారు. రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందే వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ వారు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటుందని పిలుపునిచ్చారు.



రైతు తన ఇష్టంతో భూమిని అమ్ముకోవడం లేదని ప్రాజెక్టు కోసం ప్రభుత్వం మాట ప్రకారమే భూమిని అమ్ముతున్నారని ఇలాంటి రైతుకు సరైన పరిహారం అందించి రైతును ఆనందంలో ఉంచాలన్నారు. భూ నిర్వాసితులకు కన్నీళ్లు మిగిలించవద్దన్నారు . అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన నారాయణపేట ప్రాంతానికి నీరు అవసరం ప్రాజెక్టు అవసరం అదే సందర్భంలో ప్రాజెక్ట్ కు భూమిని ఇస్తున్న రైతును కూడా సంతోష పరచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దీక్షలకు మద్దతుగా టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ పాల్గొన్నారు

# బేస్మెంట్ బిల్లును అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి

నారాయణపేట టౌన్ జూలై 22(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంగళవారం నారాయణపేట పట్టణంలోని 12వ వార్డు బహార్ పేట్ లో మొదటి విడుతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై బేస్మెంట్ నిర్మించుకున్న లబ్ధిదారురాలు సాజిదా బేగంకు ప్రభుత్వం నుండి మంజూరైనా రూ. లక్ష రూపాయల చెక్కును నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులను ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు దురుద్దేశంతో ఇందిరమ్మ బిల్లులు రావని తప్పుడు ప్రచారం చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం పై అపోహలు సృష్టి స్తున్నారని వాటిని లబ్ధిదారులు నమ్మొద్దు అన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టి పూర్తి చేసుకోవాలని కోరారు. రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలో ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. బేస్ మెంట్ల నిర్మాణం పూర్తి చేసుకున్న



లబ్ధిదారులను గుర్తించి వారికి త్వరగా వారి అకౌంట్ లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి. సలీం, సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్, మహిమూద్ ఖురేషి,మాజీ కౌన్సిలర్ వరలక్ష్మి కార్తీక్,వళ్ళ అనిల్,యూసఫ్ తాజ్, కుర్వ మనోజ్,గడ్డం వినోద్,ఆకుల బాలప్ప అడ్వకేట్, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ఎండి అజీమ్, హౌసింగ్ పిడి శంకర్ నాయక్, వార్డ్ ఆఫీసర్ భీంప్రకాష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలులో కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి

**-వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు**





నారాయణపేట టౌన్ జూలై 22(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు,విభాగాధిపతులు నదీమ్, ఎన్, శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కెన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డీఈవో గోవింద రాజులు, జీసీడీవో నర్మద, అధికారులు విద్యాసాగర్, యాదయ్య, ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది గోరంత కూడా ప్రచారం జరగడం లేదు



జయశంకర్ భూపాలపల్లి జులై 22(వుదయం ప్రతినిది) ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామని అయినా క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రచారం రావడం లేదని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారులదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి.మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది, కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ సరిగ్గా ప్రచారం రావడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మంచిగా పని చేసిన అధికారులను అభినందిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత సమాచార శాఖల అధికారులపై ఉందని తెలిపారు. ప్రధాన కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపిఆర్వో లకు ఆదేశాలు ఇస్తూ సమన్వయం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్జేడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం కింద మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలి

**-జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కు అవసరమైన ఇసుక వివరాల పై నివేదిక సమర్పించాలి**
**-పాఠశాలల్లో శానిటేషన్ ,ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





నల్గొండ జులై 22(వుదయం ప్రతినిధి): పారిశుద్ధ్యం, ఆరోగ్య విషయాలపై పాఠశాల స్థాయి మొదలుకొని మండల, జిల్లా స్థాయి లో శానిటేషన్, హెల్త్ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఆయా అంశాలపై సమీక్ష నిర్వహిసస్తూ జిల్లాలో వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఈ అంశంపై ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రత్యకించి ఈత చెట్లు ఎక్కువగా నాటాలని ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుక వివరాలపై తక్షణమే నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెంచాలన్నారు.స్టోన్ క్రషర్ ధరలు నిర్ధారించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను ఆదేశించారు. పాఠశాల పరిధిలో పారిశుద్ధం, ఆరోగ్యానికి సంబంధించి జిల్లా, మండల, పాఠశాల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయా సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలల్లో అత్యవసరమైన సివిల్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని ఆర్సిఓలను ఆదేశించారు. ఆయా పాఠశాలలకు గుడ్ల సరఫరా విషయమై శుక్రవారం నాటికి టెండర్లను పూర్తిచేయాలని, అలాగే సంక్షేమ శాఖకు సంబంధించి ఎయిడ్స్ అప్లియన్సెస్ విషయంలో వివరాలు సమర్పించాలని సంక్షేమ అధికారిని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులలో సాధ్యమైనన్ని ఆగస్టు 14 వరకు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మండ్లకు సంబంధించి కొన్ని జిల్లాలలో ఇసుక. ఇబ్బంది ఉందని,ఇసుక అందుబాటులో ఉన్న జిల్లాలు ఇతర జిల్లాలకు ఇసుక సరఫరా చేయాలని చెప్పారు. ఇసుకకరణంగా ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లు ఆగరాదన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలనే ఎంపిక చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్దిదారుల ను గుర్తించాలన్నారు. రాష్ట్ర బి సి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల ఉచిత బస్సు పథకం కింద 200 కోట్ల మహిళలు ప్రయాణం చేసి 6700 కోట్లు చెల్లించిన సందర్భంగా ఈ నెల 23 న రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహించాలన్నారు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వనమహోత్సవం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటలన్నారు. పెద్ద మొక్కలు నాటాలన్నారు. రాష్ట్ర ఎస్ సి ఎస్ టి ,సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దివ్యంగుల కు ఎయిడ్స్ అప్లయెన్సెస్ కై లబ్ధిదారులను గుర్తించి జాబితా పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్,నారాయణ్ అమిత్,సంబంధిత జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫెరెన్సు కు హాజరయ్యారు.

# వేళాపాళా లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయంతో ప్రభుత్వంపై నిందలు.?



జయశంకర్ భూపాలపల్లి జులై 22(వుదయం ప్రతినిధి) వేళాపాళా లేకుండా ఎడాపెడా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడడంతో ఇబ్బందులకు గురవుతున్నామని మహాదేవపూర్ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు మహదేవపూర్ మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతోందని ఇదేంటని అధికారులను సిబ్బందిని అడిగితే ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపమని, ఇంకెవేవో కారణాలను చెబుతున్నారు అని ప్రజలు ఆరోపిస్తూరున్నారు విద్యుత్ సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు, విద్యుత్‌లైన్లపై ఉన్న చెట్లకొమ్మల తొలగింపు, ఇతర మరమ్మతు పనుల సమయంలో సంబంధిత అధికారులు పత్రికా ప్రకటనలిచ్చి అధికారికంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు. అవి అధికారిక కరెంట్ కోతలు అంతవరకూ బాగానే ఉందని కానీ గత కొన్ని రోజులుగా రోజంతా ఎడతెరిపి లేకుండా కరెంట్ సరఫరాలో తరచుగా అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు తెలుపుతున్నారు అర్ధరాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం అనధికార కోత కాక మరేంటని ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు ఉక్కపోత ఇంటా, బయటా ఎక్కడా ఉండలేని పరిస్థితి అని అదేసమయంలో మరోవైపు ఇలా వేళాపాళాలేకుండా కరెంట్ కోతలు విధించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు వర్షపాతం లేకపోవడంతో ఒకవైపు భానుడి ప్రతాపంతో మండుతున్న ఎండలు, ఉక్కపోత, మరో వైపు అప్రకటిత విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో అల్లాడిపోతున్నామని ఇండ్ల లో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు సైతం చెడిపోయే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం కాలమాన పరిస్థితులను బట్టి మనిషి జీవితం విద్యుత్ పై ఆధారపడి ఉందని విద్యుత్ సరఫరాలో ఎప్పుడు అంతరాయం ఏర్పడుతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంటుందని దానితో చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ప్రజలు వాపోతున్నారు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుంటే మరొక్క విద్యుత్ అధికారుల తీరు మరోలా ఉంది అని పలు రకాల ఆరోపణలు విలువ ఎత్తుతున్నాయి. ఇదిలా ఉంటే గత ప్రభుత్వం హయాంలో 10 సంవత్సరాల కాలంగా లేని కరెంటు కోతలు ప్రస్తుతం అప్రకటిత కోతలతో ప్రభుత్వంపై నింద మోపేలా అధికారుల తీరు ఉందని ప్రభుత్వంలో పని చేస్తున్న అధికారులు ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా వ్యవహరించడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా మండలంలో ఎటువంటి కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు ఈ విషయంపై మహాదేవపూర్ విద్యుత్ శాఖ ఏఈ ని వుదయం ప్రతినిధి వివరణ కోరగా వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎదురవుతున్నాయని సమాధానమిచ్చారు

# కాంగ్రెస్ నాయకుల్లారా కళ్ళు ఉండి కబోదులు అయ్యారా



మధిర జూలై 22 (వుదయం ప్రతినిధి) 2014 తెలంగాణ రాకముందు మధిర పట్టణ అభివృద్ధి ఏమిటి అనేది తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి ఏమిటి అనేది మీకు కనిపించడం లేదా విమర్శించాలని విమర్శిస్తున్నారా ప్రజలకు అంతా తెలుసు.మధిర పట్టణ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ఆటంకం కాదు బట్టి ప్రతిపక్షంలో ఉండగా ప్రతి నియోజకవర్గానికి ప్రతిపక్షం స్వపక్షం అని లేకుండా నిధులు ఇచ్చి సహకరించినారు మా జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు సహాయ సహకారాలతో 80 శాతం సీసీ రోడ్లు పూర్తి అయినాయి వాటిని మీరు ఇప్పుడు ధ్వంసం చేస్తున్నారు.మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఎవరు అడ్డుకోవడం లేదు. మీరు చేసే అవకత ఒక పనులు ప్రజలను ఇబ్బంది పెడుతున్న విధానం పై ప్రశ్నిస్తున్నాము నాసిరకం పనులపై ప్రశ్నిస్తున్నాము.మీరు ఇప్పటికైనా ఒక ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసి ఆ ప్రాంతంలో ఒక చివర నుండి ఇంకో చివరకు ఆ డ్రైనేజీ వచ్చేది చూపించండిమేము ప్రతిపక్షంగా ప్రజల కోసం ప్రశ్నిస్తున్నాము మీరు ప్రతిపక్షం చేసే విమర్శలు స్వీకరించి తప్పులు సరిదిద్దుకోవాలి కానీ ప్రతి విమర్శలు చేయడం తప్పును తప్పించుకోవడం అధికార పార్టీగా సరియైన పద్ధతి కాదు మీరు చేసే తప్పులు కప్పిపుచ్చుకొనుటకు మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బాగాలేదు ఇప్పటికైనా కళ్ళు తెరవండి ఇకనైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సరిగ్గా చేస్తూ నాసిరకంగా చేయకుండా పూర్తి క్వాలిటీలో చేయాలని హెచ్చరిస్తున్నాము లేని ఎడల ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించిన భిఆర్ఎస్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు చిత్తారు నాగేశ్వరావు, పట్టణ కమిటీ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వై వి అప్పారావు, శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు.

# పీవీకే 5 గని గేట్ మీటింగ్ ఐ ఎన్ టి సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్

**-కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.**



భద్రాద్రి కొత్తగూడెం జులై 22 (వుదయం ప్రతినిధి)పీవీకే 5 గనిలో ఐ ఎన్ టీ యు సి పిట్ కమిటీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్ హాజరయ్యారు . ఈ సందర్భంగా రజాక్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజ్మెంట్ ను డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. గత నాలుగు నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలని. అలాగే మారు పేర్ల సమస్య , పెర్క్స్ పై కార్మికుని జీతంలో కట్ చేస్తున్న ఇన్కమ్ టాక్స్ ను రద్దు వంటి సమస్యలను పరిష్కరించాలని. అంతేకాకుండా కొత్తగూడెం ఏరియా లో ఏర్పడ్డ అన్ని సర్ఫేస్ డెసిగ్నేషన్ ఖాళీలను అదే ఏరియా ఉద్యోగులతో భర్తీ చేయాలని అన్నారు. కొత్తగూడెం ఏరియా లో పని చేస్తున్న ఉద్యోగుల పర్సనల్ రికార్డ్ లో కుటుంబ సభ్యుల డీటేయిల్స్ లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేయుటకు స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో జీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆ విషయంపై జీఎం వెంటనే స్పందించి ఉద్యోగుల పర్సనల్ రికార్డు లో లోపాలను సరిచేయుటకు పర్సనల్ డిపార్ట్మెంట్ వారికీ ఆదేశాలు జరిచేయడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా రక్షణ పరికరాల కొనుగోలు విషయంలో ఎల్ మైనస్ వన్ పద్ధతిని తీసివేయాలని మానేజ్మెంట్ ను డిమాండ్ చేసామన్నారు. పీవీకే 5మైన్ లో బెల్ట్ మెటీరియల్స్, పంచింగ్ మెషిన్ లు, మ్యాన్ రైడింగ్ మెటీరియల్స్ ను అన్యూవల్ ప్లాన్ లో పెట్టి ముందుగానే తెప్పించాలని కోరారు. పీవీకే మైన్ లో కార్మికులు పనిచేసే పని ప్రదేశాలలో వెంటిలేషన్ మరియు నీటి సమస్యను మైన్ మానేజ్మెంట్ వెంటనే పరిష్కరించాలని అన్నారు. తదితర కార్మిక సమస్యలను ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జానక్ ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లి వారి ద్వారా మానేజ్మెంట్ తో మాట్లాడించి కార్మిక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని రజాక్ కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కమిటీ మెంబెర్ మల్లారపు కొమరయ్య,జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబెర్ టీ. నాగార్జున, మైన్స్ కమిటీ నుండి సీతారాములు, వై శంకర్, వల్లలా సాంబమూర్తి, వీరన్న, సేఫ్టీ కమిటీ నుండి కొమ్ము సాంబయ్య,శివ క్రిష్ణ, పిట్ కమిటీ నాయకులు రామ్మోహన్ రావు,ఎం. బాలు,హుస్సేన్, శివ, అఖిల్, రామస్వామి, తారాచంద్, ఎన్ శంకర్, వెంకటేశ్వర్లు, రోహిత్, అరుణ్, బాబురావు,గణేష్, రాజేష్, రాంబాబు, కిరణ్ రాజ్, వినయ్, ఎస్.రవి, మధుసూదన్, రమాకాంత్, జె. రవి. నామాల శ్రీనివాస్, లక్ష్మణ్, శివ, నాగేశ్వరావు,రంజిత్, రాజేష్ చారి, క్రిష్ణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.


# రైలు పట్టాలపై వృద్ధుడు

**-కి మెన్ సమాచారంతో తక్షణం స్పందించిన రైల్వే ఎస్ఎస్ సుధీర్, జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి**





మధిర జూలై 22 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో రైల్వే స్టేషన్ నుండి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో రైలు పట్టాల వద్ద నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గొల్ల భూమయ్య 80 మానసిక స్థితి సరిగా లేక పట్టాల మధ్య చెట్ల లో ఉండగా మధిర రైల్వే ఎస్ఎస్ సుధీర్ మధిర జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ సోపర్ల వేణుగోపాలరెడ్డికి తెలియజేయగా వెంటనే ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ,సుదర్శన్, కిరణ్, హొంగార్డు వెంకన్న ల సహకారంతో వృద్ధుడిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం లో ఆశ్రయం కల్పించారు. సదరు వృద్ధుడి వివరాలు సేకరించి టుంబసభ్యులకుతెలియజేయగా కామారెడ్డి నుండి కుమారులు హుటాహుటిన బయలుదేరి తమ తండ్రిని స్వగ్రామానికి తీసుకువెళ్లారు.అతి కష్టం మీద మూడు కిలోమీటర్లు నుండి వర్షంలో సదరు వృద్ధుడిని తీసుకొని వచ్చిన ఆర్కే ఫౌండేషన్ కి రైల్వే సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజినెస్






## అదానీ నయా ప్లాన్..

### ఆ రంగంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

అదానీ గ్రూప్ వచ్చే ఐదు సంవత్సరాలలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో దేశంలోని విమానాశ్రయాలను విస్తరించనుంది. ప్రస్తుతం ఏడు విమానాశ్రయాలను నిర్వహిస్తున్న అదానీ గ్రూప్, నవీ ముంబై విమానాశ్రయాన్ని తమ ఆధీనంలోకి తీసుకోనుంది. నవీ ముంబై, ముంబై, అహ్మదాబాద్, జైపూర్, తిరువనంతపురం, లక్నో మరియు గువాహాటి విమానాశ్రయాల అభివృద్ధిపై దృష్టి సారించారు.అపర కుబేరుడు గౌతమ్ అదానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించనున్నారు. ఇప్పటికే అనే రంగాల్లో అదానీ గ్రూప్ తన వ్యాపారాలను నిర్వహిస్తోంది. తాజాగా అదానీ గ్రూప్ తన విమానాశ్రయ వ్యాపారాన్ని మరింతగా విస్తరించనుంది. వచ్చే అయిదేళ్లలో రూ.లక్ష కోట్ల వరకు పెట్టుబడులు ఈ రంగంలో పెట్టనున్నట్లు గౌతమ్ అదానీ కుమారుడు, అదానీ గ్రూప్ విమానాశ్రయ వ్యాపారాధిపతి జీత్ అదానీ వెల్లడించారు. అదానీ గ్రూప్ మనదేశంలో ముంబయి సీఎస్ఎమ్ఐఏ సహా 7 విమానాశ్రయాలను ఇప్పటికే నిర్వహిస్తుండగా, వచ్చే అక్టోబర్ నాటికి నవీ ముంబయి విమానాశ్రయాన్ని తమ ఆధీనంలోకి తీసుకోనుంది. విమానాశ్రయ నిర్వహణలో ఇండియాలో దూసుకెళ్తున్న అదానీ గ్రూప్ ప్రస్తుతానికి ఇతర దేశాల్లో విమానాశ్రయాలకు విస్తరించే ప్రణాళికలు లేవని జీత్ తెలిపారు. 'మనదేశంలోనే వచ్చే 10-15 ఏళ్లలో విమానయానంలో భారీ వృద్ధి అవకాశాలున్నాయని మేం భావిస్తున్నాం. పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య) పద్ధతిలో అభివృద్ధి చేయడానికి 26 విమానాశ్రయాలను గుర్తించారు. అందుకే విదేశాల కంటే ఇక్కడే బలంగా విస్తరించాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే 5 ఏళ్లలో విమానాశ్రయ మౌలిక వసతులు, స్థిరాస్తులపై రూ.95,000-96,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు జీత్ తెలిపారు. ఇందులో ఎక్కువ భాగం నవీ ముంబయి విమానాశ్రయం, ముంబయి విమానాశ్రయంపైనే పెట్టనున్నట్లు తెలిపారు. నవీ ముంబయిలో రూ.19,000 కోట్లతో 2 కోట్ల మంది ప్రయాణికుల వార్షిక సామర్థ్యంతో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నాం. ఇక్కడ నిర్మించబోయే టీ2లోనూ 3 కోట్ల మంది ప్రయాణించేలా రూ.30,000 కోట్లు, లేదా 5 కోట్ల మంది ప్రయాణించేలా రూ.40,000-45,000 కోట్ల పెట్టుబడులు పెడతామన్నారు. అలాగే అహ్మదాబాద్, జయపుర, తిరువనంతపురంలలో కొత్త టెర్మినళ్ల ఏర్పాటు ప్రణాళికలూ ఉన్నాయని, వీటితో పాటు లఖ్‌నవూలో కొత్త టెర్మినల్ విస్తరణ కూడా ఉంటుందని, గువహటిలో కొత్త టెర్మినల్‌ను అక్టోబరు-నవంబరుకల్లా అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీత్ వెల్లడించారు.

## బెట్టింగ్ యాప్స్ కేసులో బిగ్ ట్విస్ట్.. గూగుల్, మెటాకు ఈడీ నోటీసులు!




బెట్టింగ్ యాప్స్ కేసులో దర్యాప్తును ఈడీ అధికారులు స్పీడప్ చేశారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలకు నోటీసులు జారీ చేసిన ఈడీ.. తాజాగా టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాకు సమన్లు పంపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో గూగుల్, మెటాలను విచారించనుంది ఈడీ. ఈ నెల 21న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, షేర్‌చాట్, స్నాప్‌చాట్ ఇలా ఏ యాప్ ట్రెండింగ్‌లో ఉంటే.. అందులో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారు సెలబ్రిటీలు. ఈ క్రమంలో విచారణలో భాగంగా గూగుల్, మెటాకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇందులో భాగంగా బెట్టింగ్ యాప్‌ల కేసులో గూగుల్, మెటా సంస్థలకు ఈడీ సమన్లు జారీ చేసింది. జులై 28న ఆయా కంపెనీల ప్రతినిధులు తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సలర్లపై విచారణ జరుగుతోంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలో పోలీసులు నమోదు చేసిన FIRల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్‌లతో మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. తాము విచారణ చేస్తున్నప్పటికీ.. గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్‌లను తమ ప్లాట్‌ఫామ్‌లపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడమే గాక, వెబ్‌సైట్ల లింక్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయని ఈడీ పేర్కొంది. కాగా తెలంగాణలో బెట్టింగ్స్ యాప్స్ వల్ల ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. జూదాన్ని విచ్చలవిడిగా ప్రమోట్ చేయడంతో.. ప్రజలు కూడా ఆకర్షితులై.. వాటిలో డబ్బులు పెట్టి నష్టపోయారు. కొందరు లక్షలాది రూపాయలు కోల్పోయారు. దీంతో బెట్టింగ్ యాప్ వ్యవహారంలో ప్రమోటర్స్‌గా ఉన్న సినీ సెలెబ్రిటీలు, యూట్యూబర్స్ పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. ECIR నమోదు చేసింది. ఇది పోలీసులు నమోదు చేసే ఎఫ్ఐఆర్ లాంటిదే. బెట్టింగ్ యాప్ ప్రమోటింగ్ చేసినందుకు కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఈడి గుర్తించి ఈసీఐఆర్ నమోదు చేసింది. మనీ లాండరింగ్ కోణంలో ఈడి దర్యాప్తు చెయ్యనుంది. ఇప్పటికే టాలీవుడ్ నటులకు ఈడి నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఈ నెల 23న , ప్రకాష్ రాజ్ ఈ నెల 30న , మంచు లక్ష్మి ఆగస్ట్ 13న విచారణకు హజరు కావలి అని ఈడి నోటీసులు అందించింది.. బెట్టింగ్ యాప్ లతో జరిగిన అగ్రిమెంట్లు, బ్యాంక్ ఖాతాల వివరాలు తీసుకొని రావాలి అని ఆదేశించింది. మిగతా నిందితులకు సైతం త్వరలోనే ఈడి నోటీసులు ఇవ్వనుంది.

## భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు



బంగారం ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ.. పసిడి ధరలు ఆల్‌టైం హైకి చేరిన విషయం తెలిసిందే.. ఇటీవల భారీగా పెరిగిన పసిడి ధర.. తగ్గినట్లే తగ్గి మళ్లీ లక్ష మార్క్ దాటింది
.. అటు వెండి కూడా ఎన్నడూ లేని విధంగా పరుగులు పెడుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.. తాజాగా.. బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి.. స్వచ్ఛమైన పసిడి 10 గ్రాములపై తాజాగా 1100 పెరగగా.. వెండి కిలోపై ఏకంగా రూ. 2వేలు పెరిగింది. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవలే బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినప్పటికీ.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మళ్లీ పెరుగుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. జులై 22 2025 మంగళవారం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం, వెండి రేట్లు ఇలా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ.1140 పెరిగి.. రూ.1,01,290గా ఉంది. 22 క్యారెట్ల పసిడి పది గ్రాములపై రూ.1050 ధర పెరిగి.. రూ.92,850 లుగా ఉంది. వెండి ధర కిలోపై రూ.2వేలు పెరిగి రూ.1,18,000 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,01,290 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,850 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,28,000 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,00,040, 22 క్యారెట్ల ధర రూ.91,700 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,28,000 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,440, 22 క్యారెట్ల ధర రూ.93,000 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,18,000 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,290, 22 క్యారెట్ల ధర రూ.92,850 ఉంది. వెండి ధర కిలో రూ.1,18,000 గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,01,290 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,850 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,28,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,01,290, 22 క్యారెట్ల ధర రూ.92,850 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,18,000 లుగా ఉంది.




## పారదర్శకతకు సెబీ పాతర

### జెన్ స్ట్రీట్‌పై నిషేధం ఎత్తివేత

దేశీయ స్టాక్ మార్కెట్‌లో అక్రమ పద్ధతుల ద్వారా వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన అమెరికా హెడ్జ్ ఫండ్ జెన్ స్ట్రీట్‌పై విధించిన నిషేధాన్ని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు (సెబీ) ఎత్తివేసింది. తాము విధించిన రూ.4,800 కోట్ల జరిమానాను ఆ సంస్థ ఎస్క్రో ఖాతాలో డిపాజిట్ చేసిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లోకి మళ్లీ ప్రవేశించేందుకు అనుమతిచ్చినట్టు సెబీ సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ పారదర్శకతపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ ద్వారా నిఫ్టీ, బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్‌ల్లో తప్పుడు పద్ధతుల్లో రూ.43,289 కోట్ల అక్రమ లాభాలు ఆర్జించినట్టు సెబీ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే జులై తొలి వారంలో జెన్ స్ట్రీట్‌పై నిషేధం విధించింది.

ఈ అక్రమార్జనపై విచారణ పూర్తి కాకుండానే, రిటైల్ ఇన్వెస్టర్లను నిండా ముంచిన ఆ సంస్థపై ఆంక్షలు ఎత్తివేయడం ఆందోళకరం. జులై 13న రూ.4,800 కోట్లు ఎస్క్రో ఖాతాలో జమ చేయడంతో జెన్ స్ట్రీట్‌పై సెబీ నిషేధాన్ని ఎత్తివేశాయని.. అయితే.. ఆప్షన్స్ ట్రేడింగ్‌పై నిషేధం కొనసాగుతోందని సెబీ వర్గాలు పేర్కొన్నాయి. నిషేధం ఎత్తివేసిన విషయాన్ని అటు జెన్ స్ట్రీట్‌తో పాటు స్టాక్ ఎక్స్ఛేంజీలకు, డిపాజిటరీలకు, కస్టోడియన్లకు సెబీ సమాచారం ఇచ్చింది.అక్రమ పద్ధతులకు పాల్పడిన జెన్ స్ట్రీట్ సంస్థపై సెబీ జులై 3న చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ సంస్థ దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్టు సెబీ గుర్తించింది. అదే సమయంలో స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, నగదు విభాగంలో రూ.288 కోట్లు పోగొట్టుకుంది. ఈ నష్టాలను మినహాయిస్తే.. నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా సంపాదించింది. అందులో రూ.4,843 కోట్ల సొమ్మును మాత్రమే జరిమానగా చెల్లించాలని సెబీ ఆదేశించడం గమనార్హం.

## యూకో బ్యాంక్ లాభం రూ.607 కోట్లు

ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో రూ.607 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్జించిన రూ.551 కోట్లతో పోల్చితే లాభం 10.16% పెరిగింది. బలమైన రుణ వృద్ధితో పాటు ఆస్తుల నాణ్యత మెరుగుపడడం ఇందుకు దోహదపడినట్టు బ్యాంక్ తెలిపింది. ఇటు వడ్డీ ఆదాయం, అటు వడ్డీయేతర ఆదాయం కూడా పెరిగాయని బ్యాంక్ ఎండీ, సీఈఓ అశ్వినీ కుమార్ తెలిపారు. రుణాలపై ఆర్జించిన వడ్డీ ఆదాయమే రూ.6,000 కోట్ల నుంచి రూ.6,400 కోట్లకు పెరిగిందన్నారు. దీనికి తోడు నిర్వహణా వ్యయా లు 4% మాత్రమే పెరగడం లాభదాయకత పెరుగుదలకు దోహదపడిందని తెలిపారు. అయితే రుణాలపై వడ్డీ సవరణ ముందస్తుగానే ప్రకటించిన కారణంగా నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) గతంలో అంచనా వేసిన 3-3.10% నుంచి 2.9-3 శాతానికి తగ్గవచ్చని ఆయన చెప్పారు. జూన్ త్రైమాసికంలో ఎన్ఐఎం 2.96 శాతంగా ఉన్నట్టు తెలిపారు. జూన్ 30 నాటికి బ్యాంక్ మొత్తం వ్యాపారం 13.51% వృద్ధితో రూ.5,23,736 కోట్లకు పెరగగా, రుణాలు 16.48% వృద్ధితో రూ.2,25,101 కోట్లకు, డిపాజిట్లు 11.37% వృద్ధితో రూ.2,98,635 కోట్లకు చేరాయని పేర్కొంది. ఈ కాలంలో స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 3.32% నుంచి 2.63 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు కూడా 0.78% నుంచి 0.45 శాతానికి తగ్గాయి.

यूको बैंक UCO BANK



## ఆగస్టులో భారత్‌కు అమెరికా బృందం

ద్వైపాక్షిక వాణిజ్య చర్చల్లో భాగంగా అమెరికా బృందం ఆగస్టులో భారత్‌కు రానుంది. ఇప్పటికే ఐదు దశల్లో చర్చలు జరగ్గా.. తదుపరి రౌండ్ చర్చల కోసం యూఎస్ అధికారులు రానున్నారని సోమవారం ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. గత వారం వాషింగ్టన్‌లో భారత్,
అమెరికా బృందాలు ఐదో రౌండ్ చర్చలను ముగించాయి. భారత్ తరపున వాణిజ్య శాఖ స్పెషల్ సెక్రెటరీ రాజేశ్ అగర్వాల్, అమెరికా తరపున అసిస్టెంట్ యూఎస్ ట్రేడ్ రిప్రెజెంటేటివ్ బ్రెండన్ లించ్ చర్చల్లో పాల్గొన్నారు. ఆగస్టు 1వ తేది నాటికే ఇరు దేశాలు తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ పలు అంశాలపై ఇరు దేశాలు పట్టుబట్టడంతో ఈ ఒప్పందం ఆలస్యం అవుతోంది. భారత్‌లో తమ జన్యు మార్పిడి (జీఎం) విత్తనాలు, పాడి పరిశ్రమలో పాలు, పాల ఉత్పత్తులను అనుమతించాలని అమెరికా తీవ్రంగా డిమాండ్ చేస్తోంది. మరోవైపు భారత్ వాహన, స్టీల్, ఆల్యూమినియం ఉత్పత్తులపై సుంకాలను తగ్గించాలని పట్టుబడుతోంది.

# జాతీయం – అంతర్జాతీయం

## ఉప రాష్ట్రపతి ధన్‌కర్ రాజీనామా పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే



న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీష్ ధన్‌కర్ సోమవారం రాత్రి తమ పదవికి రాజీనామా చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ఆరంభం రోజునే ఆయన రాజీనామా కలకలం రేపింది. తొలిరోజు సెషన్‌కు సారథ్యం వహించిన తరువాత కొద్ది సేపటికి ఆయన రాజీనామా ప్రకటన వెలువడింది. రాష్ట్రపతి కార్యాలయానికి ఆయన రాజీనామా లేఖ పంపించారు. 74 సంవత్సరాల ధన్‌కర్ తన అనారోగ్య సమస్యల వల్ల రాజీనామా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన ఉప రాష్ట్రపతిగా 2022 నుంచి పదవిలో ఉన్నారు. రాజ్యాంగ అధికరణ 67 ఎ మేరకు ఆయన రాజీనామా తక్షణం అమలులోకి వస్తుంది. రాష్ట్రపతికి, ప్రధానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణాలో వారి మద్దతు తనకు స్ఫూర్తినిచ్చిందని వ్యాఖ్యానించారు. ఆరోగ్యానికి తగు ప్రాదాన్యత ఇవ్వాల్సి ఉంది. వైద్యుల సలహా మేరకు పదవి నుంచి వైదొలుగుతున్నానని ఆయన తమ ప్రకటనలో తెలిపారు. ఉప రాష్ట్రపతి కార్యాలయం నుంచి రాజీనామా ప్రకటన వెలువడింది. ఇన్నేళ్ల తమ పదవికాలంలో తనకు మంత్రి మండలి నుంచి, ఎంపిల నుంచి ఇతరుల నుంచి అందిన సహాయసహకారాలు ఎనలేనివి అని, ఇవి చిరకాలం గుర్తుంటాయని చెప్పారు. రాష్ట్రపతికి ధన్‌కర్ పంపించిన రాజీనామా లేఖ ఆ తరువాత పత్రికలకు విడుదల చేశారు. గొప్ప ప్రజాస్వామిక దేశానికి ఉప రాష్ట్రపతి హెూదాలో విలువైన అనుభవం సంతరించుకున్నానని తెలిపారు. ఇందుకు సభకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. దేశం సమున్నత రీతిలో ముందుకు సాగుతున్న పరిణాత్మక దశలో ఈ పదవిలో ఉండటం తనకు గర్వకారణం అన్నారు. దేశం గణనీయ ఆర్థిక పురోగతిలో ఉంది. అన్ని రంగాలలో ప్రగతి పథంలో సాగుతోందని , ఇది అందరికీ గర్వకారణం అన్నారు.

## బడికి దూరంగా గాజా చిన్నారులు

ఇజ్రాయిల్ యుద్ధాన్ని ప్రారంభించిన తర్వాత గాజాలోని లక్షలాది మంది చిన్నారులు చదువుకు నోచుకోలేకపోతున్నారు. 6.50 లక్షల మందికి పైగా పిల్లలు స్కూల్‌కు దూరమయ్యారు. ది యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్(యూనిసెఫ్) ఈ విషయాన్ని వెల్లడించింది. యునిసెఫ్ సమాచారం ప్రకారం.. 2023, అక్టోబర్‌లో గాజాపై ఇజ్రాయిల్ దాడులకు దిగిన విషయం విదితమే. ఆ తర్వాత గాజాలో కఠినమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. లక్షలాది మంది చిన్నారులకు విద్య అందటం నిలిచిపోయింది. పైగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి ఇక్కడి స్కూళు ఆశ్రయాలుగా మారాయి. ఇవి నిరాశ్రయులైన లక్షలాది మంది ప్రజలతో కిక్కిరిసిపోయి కనిపిస్తున్న పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి. ఇజ్రాయిల్ ఉన్మాద చర్యల కారణంగా ఇక్కడి పిల్లలు తినటానికి తిండికి కూడా నోచుకోలేకపోతున్నారు. పాఠశాల విద్యను పూర్తి చేసిన వేలాది మంది కాలేజీ చదువును పూర్తి చేయలేని పరిస్థితులు గాజాలో కనిపిస్తున్నాయి. షెల్టర్లు, క్యాంపుల్లో



తలదాచుకుంటున్న అనేక మంది చిన్నారులు.. ఆహారం, నీరు కోసం వెతుక్కోవాల్సిన దారుణం పరిస్థితులు గాజాలో ఉన్నాయి. తన యుద్ధోన్మాద చర్యలతో వేలాది మందిని పొట్టనబెట్టుకున్న ఇజ్రాయిల్.. ఇప్పటికీ గాజాపై అదే తంతును కొనసాగిస్తున్నది. ఫలితంగా 90 శాతం జనాభా తమ నివాస ప్రాంతాలను వీడి సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాల్సిన పరిస్థితులు అక్కడ ఏర్పడ్డాయి.

## ఆ 12 మంది నిర్దోషులే..



ముంబై: ముంబైలో 2006లో రైలు పేలుళ్లలో 189 మంది మర ణం, 800 మందికి గాయపడిన కేసులో 19 ఏళ్ల తర్వాత బాంబే హైకోర్టు సోమవారం నాడు తీర్పు ప్రకటించింది. సీరియల్ బాంబు పేలుళ్ల కేసులో దిగువకోర్టు దోషులుగా నిర్ధారించిన 12 మందిని హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. 2006 జూలై 11న ముంబై లోకల్ ట్రైన్‌లలో 11 నిముషాల వ్యవధిలో వేర్వేరుగా జరిగిన పేలుళ్లలో 189 మంది మరణించారు. 800 మందికి పైగా గాయపడ్డారు. 2015లో, ట్రయల్ కోర్టు 12 మంది నిందితులను దోషులుగా తేల్చి, వారిలో ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన వారికి జీవిత ఖైదు విధించింది. కాగా, సోమవారం నాడు బాంబే హైకోర్టు ట్రయిల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఈ నిందితులే పేలుళ్లకు పాల్పడ్డారని కేసును నిరూపించడంలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైందని జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది. నిందితులు నేరం చేశారని పూర్తిగా నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని. అందువల్లే ట్రయిల్ కోర్టు చేసిన దోష నిర్ధారణ రద్దుచేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. నిందితులు మరో ఇతర కేసులలో దోషులు కానిపక్షంలో వారిని జైలునుంచి విడుదల చేయాలని కోర్టు వెల్లడించింది. నేరాన్ని ప్రాసిక్యూషన్ నిరూపించలేకపోయినందువల్ల నిందితులకు –బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద విముక్తి ప్రసాదించినట్లు న్యాయమూర్తులు ప్రకటించారు. పేలుళ్లు జరిగిన 100 రోజుల తర్వాత ఒక వ్యక్తి అనుమానితుడిని గుర్తించుకోవడం అసాధ్యమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. దర్యాప్తు సమయంలో స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు, ఆయుధాలు, మ్యాప్‌లకు పేలుళ్లకు సంబంధం లేనివిగా కన్పించాయని కోర్టు పేర్కొంది. పేలుళ్లలో ఎలాంటి బాంబులను ఉపయోగించారో కూడా ప్రాసిక్యూషన్ నిరూపించలేక పో యిందని పేర్కొన్నది. 2006 జూలై 11న సాయంత్రం ఉ ద్యోగులు విధులనుంచి వస్తున్న లోకల్ రైళ్లలో కేవలం 11 నిముషాల వ్యవధిలో 11 బాంబులు పేలాయి.

## ట్రంప్ సుంకాలపై దక్షిణ కొరియాలో వ్యతిరేకత

దక్షిణ కొరియా, అమెరికాలది చిరకాల మైత్రి. అయితే ఇదంతా నిన్నటి ముచ్చట. దక్షిణ కొరియా ఉత్పత్తులపై ఆగస్ట్ 1వ తేదీ నుంచి ఇరవై ఐదు శాతం సుంకం విధిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న హెచ్చరికలతో ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. నిన్నటి వరకూ అమెరికాను, ట్రంప్‌ను ఎంతో ఇష్టపడిన దక్షిణ కొరియా వాసులు ఇప్పుడు ముఖం తిప్పుకుంటున్నారు.

'అమెరికా ఆర్థిక వ్యవస్థ ఎంతో బలమైనది. అయితే ఇప్పుడు అమెరికా భౌగోళిక రాజకీయ సమతూకానికి ముప్పు కలిగిస్తోంది' అని సిడ్నీ సిమ్ అనే వ్యక్తి విమర్శించారు. ఆయన కొన్ని సంవత్సరాల క్రితం బిజినెస్ వీసాపై అమెరికా వెళ్లి వచ్చారు. అమెరికా, దక్షిణ కొరియా మధ్య దీర్ఘకాలంగా 'ఫెవికాల్' బంధం కొనసాగుతోంది. ఆసియాలో అమెరికాకు దక్షిణ కొరియా అత్యంత సన్నిహిత భాగస్వామి. ఉత్తర కొరియా వ్యతిరేక కార్యకలాపాల నిమిత్తం 28,000 మంది అమెరికా సైనికులకు ఆతిథ్యం ఇస్తోంది. ఇతర దేశాల కంటే అమెరికాలోనే ప్రవాస దక్షిణ కొరియా వాసులు ఎక్కువ మంది నివసిస్తున్నారు. అయితే ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అజెండా కారణంగా ద్వైపాక్షిక సంబంధాలకు విఘాతం ఏర్పడింది. ఈ వారం ప్రారంభంలో ప్యూ రిసెర్చ్ సెంటర్ నిర్వహించిన సర్వేలో 61 శాతం మంది దక్షిణ కొరియన్లు అమెరికా పట్ల సానుకూలత వ్యక్తం చేశారు. గత సంవత్సరం జరిపిన సర్వేలో ఈ సానుకూలత 77 శాతం ఉండడం గమనార్హం. అమెరికాతో వచ్చే నెల 1వ తేదీ నాటికి వాణిజ్య ఒప్పందం కుదరని పక్షంలో దక్షిణ కొరియా తీవ్ర ఒడుదుడుకులను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్, నౌకలు, కార్లు, జనరేటర్లను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న దక్షిణ కొరియా తన ఎగుమతుల ద్వారా జీడీపీలో 40 శాతానికి పైగా పొందుతోంది. ట్రంప్ తన టారిఫ్ హెచ్చరికలపై దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ లే-మయుంగ్‌కు లేఖ రాయడంతో పాటు ఆ దేశంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దక్షిణ కొరియాలోని తమ దళాలకు సియోల్ పెద్దగా చేస్తున్నది ఏమీ లేదని విమర్శించారు. ఇదిలావుండగా అమెరికాతో గడువు నాటికి ఒప్పందం కుదిరే అవకాశమేమీ లేదని దక్షిణ కొరియా తేల్చి చెప్పింది.

## పార్లమెంట్‌లో భగ్గుమన్న ప్రతిపక్షాల నిరసనలు..

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలి రోజే వాడీ వేడీగా జరిగాయి. ఇటు అధికార పక్షం, అటు ప్రతిపక్షాలు ప్రతి నిధులు పరస్పరం నినాదానాలతో హెరెత్తించారు. 'ఆపరేషన్ సిందూర్', ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత వారించినా వాళ్ల నిరసనకు దిగడంతో లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. సోమవారం లోక్‌సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సిందూర్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. భారత్, పాక్‌ల మధ్య యుద్ధాన్ని నేను ఆపాను అంటూ ట్రంప్ ప్రగల్భాలు పలకడంపై మోడీ సభా వేదికగా వివరించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. అయితే.. స్పీకర్ ఓం బిర్లా తరు వాత చర్చల్లో అందుకు అను మతి స్తానంటూ చెప్పారు. అయినా సరే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ, సీపీఐ(ఎం), సీపీఐ, ఎన్‌సీపీ తదితర ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు ప్రధాని మాట్లాడాల్సిందే నని పట్టుబట్టారు. సభ మొదలైన కాసేపటికే మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతి పక్షాలు పట్టువీడకపోవడంతో సభ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది. తరువాత ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగడం తో చివరకు నేటికి సభను వాయిదా పడింది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్య రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఏ అంశంపై అయినా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కిరణ్ రిజిజు మరింత వివరణ ఇస్తూ, మధ్యాహ్నం 2.30 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఉందని, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంటే వాళ్లు (ప్రతిపక్ష ఎంపీలు) సభలో నిరసన తెలుపుతున్నారని, సమావేశాల తొలిరోజే ఇలా చేయడం సరికాదని అన్నారు.

## స్కూల్ పై కూలిన శిక్షణ విమానం..



బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన శిక్షణ విమానం సోమవారం నాడు రాజధాని ఢాకాలో ఒక స్కూల్ భవనంపై కూలిపోవడంతో 19 మంది చనిపోయారు. 70 మందికి పైగా గాయపడ్డారు. చైనాలో తయారైన ఎఫ్ –7 జెట్ విమానం ఢాకాలోని ఉత్తరాప్రాంతంలోని మైల్ స్టోన్ స్కూల్, కాలేజీ భవనంపై కూలిపోయింది. స్కూల్ లోనూ, కాలేజీలోనూ తరగతులు జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఫలితంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆరు ఆస్పత్రులకు తరలించేందుకు రిస్క్యూ టీమ్ లు , సిబ్బంది కృషి చేస్తుంటే ప్రమాద స్థలంలో పెద్దఎత్తున మంటలు, దట్టమైన నల్లటి పొగ అలుముకోవడం టెలివిజన్ ఫుటేజ్ లో కన్పించింది. ఫలితంగా సహాయ కార్యక్రమాలకు అంతరాయం కలిగింది. బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన ఎఫ్ –7 బిజిఐ శిక్షణ విమానం మధ్యాహ్నం 1.06 ప్రాంతంలో ఉత్తరాలో కూలిపోయిందని సైన్యం పబ్లిక్ రిలేషన్స్ విభాగం ప్రకటించింది. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక దళ సిబ్బంది రంగంలోకి దిగి, కూప్పకూలిన విమానం శిథిలాలపై నీరు కుమ్మరించారని రాయిటర్స్ పేర్కొంది. కాగా, గాయపడిన 70 మందిలో దాదాపు 48 మంది పరిస్థితి విషమంగా ఉందని హెల్త్ డిపార్ట్ మెంట్ చీఫ్ అడ్వైజర్ , డాక్టర్ సయ్యదూర్ రెహమాన్ తెలిపారు. విద్యార్థులలో చాలా మంది కాలిన గాయాలతో, తీవ్రంగా రక్తం కారుతుండగా పరుగులు పెట్టడం కన్పించింది. మృతులలో మూడో క్లాస్ విద్యార్థి, 12,14 ఏళ్ల పిల్లలతో పాటు 40 ఏళ్ల వ్యక్తి , పలువురు కూడా తమ ఆస్పత్రిలో చేరినట్లు డాకా మెడికల్ కాలేజీ, బర్న్ యూనిట్ కు చెందిన బిధాన్ సర్కార్ తెలిపారు. అంబులెన్స్ లు వెంటనే అందుబాటులో లేకపోవడంతో ఆర్మీ సిబ్బంది విద్యార్థులను తమ చేతుల్లో మోస్తూ, రిక్షాలు, వ్యాన్ లలో వివిధ వాహనాల పైన అస్పత్రికి తరలించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. విమానం మూడు అంతస్థుల పాఠశాల ముందు భాగంలో కూలిపోవడంతో ఎక్కువమంది విద్యార్థులే ప్రమాదం పాలయ్యారు. 19 మందికి పైగా మరణించగా చాలామంది గాయపడ్డారని ఓ టీచర్ తెలిపారు. స్కూల్, కాలేజీ టీచర్లు, ఇతర సిబ్బంది వెంటనే విద్యార్థులను రక్షించేందుకు చర్చలు చేపట్టారు.

కాగా, బంగ్లాదేశ్ వైమానిక దళం ప్రమాద కారణాలను కానీ, కనీసం పైలెట్ బతికి ఉన్నాడా లేదా అన్న విషయాన్ని కానీ ప్రకటించలేదు.

## వడగాలులలతో ఏడాదిన్నర బడికి దూరం

న్యూఢిల్లీ : పర్యావరణ మార్పులతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. వీటికి తోడు వడగాల్పులు జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అయితే ఈ వాతావరణ మార్పులు విద్యపై కూడా ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయని అంతర్జాతీయ నివేదిక వెల్లడించింది. వడగాల్పులకు చిన్నారులు త్వరగా అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు ఏడాదిన్నరపాటు పాఠశాల విద్యను కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపింది. ఇది దశాబ్దాల పాటు విద్యారంగంలో సాధించిన అభివృద్ధిని నాశనం చేసే అవకాశం ఉందని హెచ్చరించింది. పర్యావరణ మార్పులతో వడగాల్పులు, కార్చిచ్చులు, తుఫానులు, వరదలు, కరువులు, వ్యాధులు మరియు సముద్ర మట్టాలు పెరగడం వంటి ప్రకృతి విపత్తులు తీవ్రమవుతున్నాయి. ఈ విపత్తులతో మధ్య –ఆదాయ దేశాలు ప్రతి ఏడాది పాఠశాలలను మూసివేస్తున్నాయని, దీంతో విద్యార్థుల్లో అభ్యాసం క్షీణించడం, డ్రాపవుట్స్ పెరగవచ్చని సూచించింది. "మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేటింగ్ క్లైమేట్ కమ్యూనికేషన్ అండ్ ఎడ్యుకేషన్ (ఎంఈసీసీఈ)" కింద యునెస్కోకి చెందిన అంతర్జాతీయ విద్య పర్యవేక్షణ (జీఈఎం) బందం, కెనడాలోని సస్కెట్చేవాన్ యూనివర్సిటీలు ఈ నివేదికను రూపొందించాయి. గత 20 ఏండ్లల్లో సుమారు 75శాతం తీవ్ర వాతావరణ పరిస్థితులతో పాఠశాలలు మూసివేయబడ్డాయని, ఇవి ఐదు మిలియన్లు లేదా అంతకంటే ఎక్కువ మందిని ప్రభావితం చేశాయని తెలిపాయి.

## ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో స్వల్ప ప్రకంపనలు

న్యూఢిల్లీ: మంగళవారం ఉదయం ఢిల్లీ – ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని స్వల్పంగా భూకంపం కంపించిం?ది. స్వల్పంగా కంపనలు గుర్తించినప్పటికీ, ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. భారత జాతీయ భూకంప శాస్త్ర కేంద్రం విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఉదయం 6 గంటలకు 3.2 తీవ్రతతో భూకంపం నమోదైంది. ఈ భూకంపానికి హర్యానాలోని ఫరిదాబాద్ ప్రాంతం కేంద్రంగా నమోదైంది. భూకంపం కేంద్ర బిందువు అక్షాంశం 28.29 డిగ్రీలు ఉత్తరంగా, రేఖాంశం 72.21 డిగ్రీలు తూర్పుగా నమోదు అయింది. భూమి ఉపరితలానికి 5 కిలోమీటర్ల లోతులో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయని శాస్త్రజ్ఞులు వెల్లడించారు.

భూకంపం వల్ల ఎక్కడా ప్రజలందరిలో ఆందోళన లేనప్పటికీ, కొద్దిసేపు ఇంటి బయటకు పరుగులు తీశారు. అయితే ఈ ప్రకంపనలు తక్కువ తీవ్రత కలిగి ఉండటంతో ఏవిధమైన నష్టం సంభవించలేదు. సాధారణంగా 3.0 4 తీవ్రతకు సంబంధించిన భూకంపాలు సురక్షితమైనవే కావడంతో అధికారులు ప్రజలకు భయపడాల్సిన అవసరం లేదని వెల్లడించారు.

## ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై కాంగ్రెస్ అనుమానాలు..

న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ధన్‌ఖఢ్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. దీన్ని బట్టి నిన్న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగింది. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖఢ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది' అని రమేశ్ రాసుకొచ్చారు.

## న్యాయ వ్యవస్థలో విదేశీ జోక్యమా?

మాజీ అధ్యక్షుడు జెయిర్ బోల్సో నారోపై జరుగుతున్న విచారణతో సంబంధమున్న అధికారులపై వీసా నిషేధం విధించాలని అమెరికా తీసుకున్న నిర్ణయాన్ని బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డి సిల్వా తప్పుపట్టారు. అమెరికా నిర్ణయం ఏకపక్షమని, నిరాధారమని మండిపడ్డారు. తమ న్యాయ వ్యవస్థలో విదేశీ జోక్యాన్ని అంగీకరించే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. దేశాల మధ్య పరస్పర గౌరవం, సార్వభౌమత్వానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలను అమెరికా చర్య ఉల్లంఘిస్తోందని ఆయన ఓ ప్రకటనలో విమర్శించారు. బోల్సోనారోపై విచారణ జరుపుతున్న బ్రెజిల్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అలెగ్జాండర్ డి మొరాయస్, ఆయన కుటుంబం, కొందరు కోర్టు అధికారులపై అమెరికా ప్రభుత్వం మూడు రోజుల క్రితం వీసా ఆంక్షలు విధించింది.

దీంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, బ్రెజిల్ ప్రభుత్వం మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. 2022లో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో పరాజయం పాలైన ట్రంప్ సన్నిహితుడు బోల్సోనారో తిరుగుబాటుకు కుట్ర పన్నారంటూ ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై బోల్సోనారో పై సెర్చ్ వారంట్లు, ఆంక్షల ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఈ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్ ఏకంగా బ్రెజిల్ న్యాయ వ్యవస్థలోనే తలదూర్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఇతర అధికారులపై వీసా నిషేధాన్ని విధించారు. దీనిపై లూలా స్పందిస్తూ 'బ్రెజిల్ అధికారాలు, సంస్థల ముఖ్యమైన కార్యకలాపాలలో జోక్యాన్ని ఎట్టి పరిస్థితులలోనూ సహించం. ఎవరు ఏ రూపంలో భయపెట్టినా లేదా బెదిరించినా రాజీ పడే ప్రశ్నే లేదు. ఎందుకంటే ఆ సంస్థలు, అధికారాలు ప్రజాస్వామిక పాలనను శాశ్వతంగా కాపాడతాయి. పరిరక్షిస్తాయి' అని స్పష్టం చేశారు. ఇదిలావుండగా ప్రాసిక్యూటర్ జనరల్ పాలో గోనెట్‌పై కూడా అమెరికా వీసా నిషేధం విధించిందని సొలిసిటర్ జనరల్ జార్జ్ మెస్సియాస్ తెలిపారు.

మొత్తంమీద బ్రెజిల్ సుప్రీంకోర్టులోని 11 మంది న్యాయమూర్తులలో ఏడుగురిపై అమెరికా వీసా ఆంక్షలు విధించింది.

# చక్కని ఆరోగ్యం

## ఖాళీ కడుపుతో వీటిని తింటున్నారా..?



మీరు కూడా మీ రోజును స్వీట్లతో ప్రారంభిస్తారా? ఖాళీ కడుపుతో స్వీట్లు తింటూ సమయాన్ని ఆస్వాదిస్తారా..? అయితే.. మీకో షాకింగ్ న్యూస్. ఈ అలవాటు మీ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదయం నిద్రలేచిన వెంటనే తీపి పదార్థాలు తినడం చాలా మంది దినచర్యలో భాగం.. అది టీ అయినా.. బిస్కెట్లు లేదా స్వీట్.. లేదా బ్రెడ్-జామ్ వంటి తేలికపాటి తీపి ఏదైనా కావచ్చు.. కానీ ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం నిజంగా సురక్షితమేనా? ఇది సాధారణ అలవాటు అనుకోవచ్చా..? లేదా ఆరోగ్యానికి హానికరమా? ఏ విధంగా శరీరాన్ని దెబ్బతీస్తుంది..? ఇటీవలి పరిశోధన.. వైద్య నిపుణుల అభిప్రాయం దీనిపై చాలా దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. శరీరం ఖాళీ కడుపుతో స్వీట్లు (గ్లూకోజ్ లేదా ఫ్రక్టోజ్) తీసుకున్నప్పుడు, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా వేగంగా పెరుగుతుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ హార్మోన్ పెద్ద మొత్తంలో విడుదలకు కారణమవుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ఉదయం ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ప్రమాదం పెరుగుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం వంటి వ్యాధులకు కారణమవుతుంది. ఈ అలవాటు చాలా కాలం పాటు కొనసాగితే, అది జీవక్రియ ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల మీకు తక్షణ శక్తి.. మంచి అనుభూతి లభిస్తుందని.. కానీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని.. RML హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ గిరి వివరిస్తున్నారు. కానీ కొంతకాలం తర్వాత రక్తంలో చక్కెర తగ్గినప్పుడు, మీరు అలసట, చిరాకు, తక్కువ శక్తి వంటి సమస్యలను ఎదుర్కొంటారు. దీనిని షుగర్ క్రాష్ అంటారు. ఇది రోజు సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. కొంతమంది నిపుణులు దీనిని రియాక్టివ్ హైపోగ్లైసీమియా అని పిలుస్తారు.. దీనిలో రక్తంలో చక్కెర మొదట పెరుగుతుంది.

తరువాత చాలా వేగంగా తగ్గుతుంది. స్వీట్లలో ఉండే ప్రాసెస్ చేసిన చక్కెర ఖాళీ కడుపుతో తీసుకుంటే గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం కలిగిస్తుంది. ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల కడుపులోని మంచి బ్యాక్టీరియా సమతుల్యత దెబ్బతింటుంది. దీనివల్ల శరీరంలో వాపు, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. ఉదయం సమయం జీర్ణవ్యవస్థకు చాలా సున్నితంగా ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో ప్రాసెస్ చేసిన లేదా శుద్ధి చేసిన చక్కెరను నివారించడం మంచిది.

## చక్కెరకు బదులు ఇవి వాడుతున్నారా?





శరీరంలో చక్కెర మోతాదు తగ్గించుకునే ప్రయత్నంలో చాలామంది స్వీట్నర్లను ఆశ్రయిస్తుంటారు. అయితే, 'ఎరిత్రిటాల్' వంటి కొన్ని స్వీట్నర్లు ఆరోగ్యానికి హానికరం కావచ్చని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. వీటి వినియోగం గుండె, మెదడుకు సంబంధించిన తీవ్ర సమస్యలకు దారితీయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ ఫ్రీ పేరుతో దొరికే స్వీట్నర్స్‌లో ఉండే ఈ ప్రమాదకర పదార్థం ప్రాణాలకు డేంజర్ కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మధుమేహం బారిన పడినవారు, బరువు తగ్గాలనుకునేవారు చక్కెర వాడకాన్ని తగ్గించడం సర్వసాధారణం. ఈ క్రమంలో, చాలామంది రుచి కోసం కృత్రిమ తీపి పదార్థాలు (స్వీట్నర్స్) వాడుతున్నారు. అయితే, అన్ని స్వీట్నర్లు సురక్షితం కాదని, ముఖ్యంగా 'ఎరిత్రిటాల్' అనే ఒక రకం స్వీట్నర్ ప్రాణానికే ప్రమాదకరమని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. దీని వాడకం వల్ల గుండెపోటు, మెదడు స్ట్రోక్ వచ్చే ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఏంటీ ఎరిత్రిటాల్? ఎందుకు ప్రమాదం? ఎరిత్రిటాల్ అనేది తక్కువ కేలరీలు ఉండే ఒక స్వీట్నర్. దీన్ని షుగర్-ఫ్రీ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, కీటో డైట్ స్నాక్స్‌లో ఎక్కువగా వాడుతుంటారు. ఇది సాధారణ చక్కెరలాగే తీపిగా ఉన్నప్పటికీ, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. అందుకే డయాబెటిస్ ఉన్నవారు, బరువు తగ్గాలనుకునేవారు దీనిని ఎక్కువగా వినియోగిస్తారు. అయితే, ఎరిత్రిటాల్ సురక్షితం కాదని పలు అధ్యయనాలు స్పష్టం చేశాయి. యూనివర్సిటీ ఆఫ్ కొలరాడోకు చెందిన నిపుణులు జరిపిన పరిశోధనలో ఎరిత్రిటాల్ మెదడులోని కణాలను దెబ్బతీస్తుందని, మెదడుకు రక్త సరఫరా చేసే నాళాలపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుందని తేలింది. దీన్ని వాడిన మూడు గంటల్లోనే శరీరంలో ఈ మార్పులు కనిపించడం గమనార్హం. సోడా తీసుకున్నప్పుడు ఎలాంటి నష్టం జరుగుతుందో, ఎరిత్రిటాల్ కూడా అంతే స్థాయిలో డ్యామేజ్ చేస్తుందని పరిశోధకులు గుర్తించారు. గుండెపోటు, స్ట్రోక్ ముప్పు: ఎరిత్రిటాల్ వాడకం వల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు తగ్గిపోతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలు వెడల్పుగా ఉండటానికి, రక్త సరఫరా సజావుగా సాగడానికి తోడ్పడుతుంది. ఇది తగ్గడం వల్ల రక్తనాళాలు కుచించుకుపోయి, రక్తం గడ్డకట్టే సమస్యలు తలెత్తుతాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ స్థాయిలు పెరిగి శరీర కణాలు దెబ్బతింటాయి. క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, అమెరికాలో 4 వేల మందిపై జరిపిన పరిశోధనలో ఎరిత్రిటాల్ తీసుకుంటున్నవారిలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. కేవలం 30 గ్రాముల ఎరిత్రిటాల్ వినియోగం కూడా ప్రమాదకరమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఆ నలుగురిలో మీరున్నారా..?



అప్పటిదాకా బాగానే ఉంటారు. మనతో నవ్వుతూ మాట్లాడతారు. ఇంతలోనే పక్షవాతం బారిన పడ్డారనే సమాచారం మనల్ని దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. బ్రెయిన్ స్ట్రోక్ అంటే నూటికో కోటికో వచ్చే జబ్బు కాదు. ప్రతి నలుగురిలో ఒకరికి వచ్చే ప్రమాదం ఉంది. ఆ నలుగురిలో మీరున్నారా? అది తెలుసుకోవడం ఎలా? ఇంతకీ మీ బ్రెయిన్ భద్రమేనా? దేశంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోతున్నాయి. ప్రతి నలుగురిలో ఒకరు పక్షవాతం బారిన పడుతున్నారు. గత 20 ఏళ్లలో దేశంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు డబుల్ అయ్యాయి అంటే.. మెదడుకు డేంజర్ బెల్స్ ఏ స్థాయిలో మోగుతున్నాయో మనం అర్థం చేసుకోవచ్చు. బ్రెయిన్ స్ట్రోక్.. మన దేశంలో కోట్లాదిమందిని పీడిస్తున్న వ్యాధి. ప్రతి 20 సెకండ్లకు ఒకరికి పక్షవాతం వస్తుందని, ఏటా దాదాపు 18 లక్షల మంది బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతానికి గురౌతున్నారని మీకు తెలుసా? దీనికి సంబంధించి అనేక రకాల చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటి మీద అవగాహన లేక ఎంతోమంది ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.

ఒక శాతం మంది మాత్రమే మెరుగైన వైద్యంతో బయటపడుతున్నారు. అసలు బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, జన్యుపరమైన కారణాలు, ఒబేసిటీ, హై బీపీ, డయాబెటిస్, స్మోకింగ్ వంటివి ప్రధాన కారణాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డ్రింకింగ్, అన్ హెల్తీ ఫుడ్ హ్యాబిట్స్ కూడా ఇబ్బందికరంగా మారయంటున్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతానికి గురయ్యేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఇందులో 25శాతం మంది 40 ఏళ్ల లోపువారే అవ్వడం మరింత ప్రమాదకరం అంశం. ఇటీవల కాలంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు బాగా పెరుగుతున్నాయి. ఒకప్పుడు వయసు పైబడిన వారికే వచ్చే ఈ బ్రెయిన్ స్ట్రోక్ ఇప్పుడు చిన్న వయసు వారికి కూడా రిస్క్ ను పెంచేసింది. 20 ఏళ్లతో పోల్చితే పక్షవాతం కేసులు రెట్టింపు అయ్యాయని రిపోర్టులు తెలుపుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రమాదకరంగా మారుతున్న వ్యాధుల్లో బ్రెయిన్ స్ట్రోక్ ప్రధానంగా ఉండడం ఆందోళనకు గురి చేస్తోంది.

మెదడుకు రక్త సరఫరా అకస్మాత్తుగా ఆగిపోవడం లేదా మెదడులోని రక్తనాళాలు పగిలిపోవడంతో బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది.

దీంతో మెదడులోని కణాలు చనిపోయి.. ఏదో ఒక అవయవం చచ్చుబడిపోవడం లేదా చనిపోయే అవకాశం ఉంటుంది. స్ట్రోక్ వచ్చిన ఒక్క నిమిషంలోనే, బ్రెయిన్‌లో 20 లక్షల న్యూరాన్స్ చనిపోతాయని నిపుణులు చెబుతున్నారు.

## వ్యాధుల్ని నయం చేసే కరక్కాయ..!



కొవ్వు కరిగించేందుకు సహకరిస్తుంది. కరక్కాయ పొడిలో ఉప్పు చేర్చి.. దంతధావనం చేస్తే చిగుళ్లు గట్టిపడి వ్యాధులు రావని పెద్దలు చెపుతుంటారు. కరక్కాయ నమలడం వలన పిప్పిపన్ను పోటు తగ్గుతుందట. భోజనానికి అరగంట ముందు కరక్కాయ చూర్ణానికి కొంచెం బెల్లం కలిపి అరచెంచాడు మోతాదుగా రెండు పూటలా తీసుకుంటుంటే రక్తమొలలు తగ్గిపోతాయని చెపుతుంటారు. కరక్కాయను ఆయుర్వేదంలో విరివిగా ఉపయోగిస్తారు. ఎన్నోఔషధ గుణగణాలు కలిగిన కరక్కాయలో చలవ చేసే గుణం ఉంది. ఇది పైత్యాన్ని హరిస్తుంది. దగ్గుతో బాధపడేవారు చిన్న కరక్కాయ ముక్కను బుగ్గన ఉంచుకుంటే ఉపశమనం కలుగుతుంది. కరక్కాయ దీర్ఘకాలిక దగ్గుకు మంచి పరిష్కారం. చిన్న పిల్లలకు కూడా కరక్కాయ పొడి పాలలో కలిపి తినిపించవచ్చు. దీంతో జలుబు, దగ్గు తగ్గిపోతుంది. కరక్కాయ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు కూడా ఇది తోడ్పడుతుంది. త్వరగా ఆహారం జీర్ణం అవుతుంది. అంతేకాదు ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ కరక్కాయను తీసుకుంటే చర్మ సంబంధిత సమస్యలు తగ్గిస్తుంది. ప్రధానంగా దురదలు, ఎగ్జిమా వ్యాధి కూడా ఇది మంచి రెమిడీ. కరక్కాయతో చర్మ సౌందర్యాన్ని కూడా పెంచుకోవచ్చు. అంతేకాదు కరక్కాయ పొడిని ముఖానికి అప్లై చేస్తే కూడా మొటిమలు మాయం అవుతాయి. ముఖం కాంతివంతంగా మారిపోతుంది. కరక్కాయ ముక్కలను నీళ్లలో నానపెట్టి, ఆ నీటిని తాగితే గుండెకు బలం. వాంతులవుతున్నప్పుడు కరక్కాయ పొడిని మంచినీళ్లలో కలిపి తీసుకుంటే తగ్గుతాయి. కరక్కాయలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషాలను బయటకు పంపించేస్తాయి. ఉదయం ఖాళీ కడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. కొవ్వు కరిగించేందుకు సహకరిస్తుంది. కరక్కాయ పొడిలో ఉప్పు చేర్చి.. దంతధావనం చేస్తే చిగుళ్లు గట్టిపడి వ్యాధులు రావని పెద్దలు చెపుతుంటారు. కరక్కాయ నమలడం వలన పిప్పిపన్ను పోటు తగ్గుతుందట. భోజనానికి అరగంట ముందు కరక్కాయ చూర్ణానికి కొంచెం బెల్లం కలిపి అరచెంచాడు మోతాదుగా రెండు పూటలా తీసుకుంటుంటే రక్తమొలలు తగ్గిపోతాయని చెపుతుంటారు.

## బెల్లీ ఫ్యాట్ తగ్గించే దాల్చినచెక్క..!



బరువు తగ్గడం, ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించుకోవడం ఎంతోమందికి ఒక సవాలుగా మారింది. వ్యాయామాలు, యోగా వంటివి దైనందిన జీవితంలో భాగం చేసుకుంటున్నా, ఆహార నియమాలు పాటించడం అంతే ముఖ్యం. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు, బరువు తగ్గేందుకు సహాయపడే కొన్ని ప్రత్యేక పదార్థాలను డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి అద్భుతమైన పదార్థమే మన వంటింట్లో నిత్యం వాడే దాల్చినచెక్క. ఈ సుగంధ ద్రవ్యం కేవలం రుచికే కాదు, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. దాల్చినచెక్కను సరైన పద్ధతిలో ఎలా ఉపయోగించాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. దాల్చినచెక్కలో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇది ఆకలిని నియంత్రించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేయడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మెటబాలిజంను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాదు, ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ క్యాన్సర్ గుణాలు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది ఆరోగ్యంగా ఉండటానికి అన్ని విధాలుగా తోడ్పడుతుంది. దాల్చినచెక్క నీళ్లు: ఒక లీటర్ నీటిని బాగా మరిగించి, అందులో రెండు దాల్చినచెక్క ముక్కలు లేదా రెండు టీస్పూన్ల దాల్చినచెక్క పొడి వేయాలి. పది నిమిషాలు మరిగించి, నీటి రంగు మారిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి వడగట్టాలి. ఈ నీటిని ఒక బాటిల్‌లో పోసుకుని రోజంతా అప్పుడప్పుడూ తాగాలి. ఉదయం పరగడుపున తీసుకుంటే మరింత మంచి ఫలితం ఉంటుంది.

అల్లం, దాల్చినచెక్క డ్రింక్: ఒకటిన్నర కప్పుల నీటిని మరిగించి, రెండు దాల్చినచెక్క ముక్కలు, ఒక చిన్న అల్లం ముక్క వేయాలి. నీరు మరుగుతుండగానే పావు టీస్పూన్ గుగ్గుల పొడి (శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది), పావు టీస్పూన్ గార్సీనియా పొడి (మలబార్ చింతపండు) లేదా మాంగోస్టీన్ పొడి కలపాలి. ఈ పదార్థాలన్నీ కలిపి మరిగించిన తర్వాత, నీటిని వడగట్టి చిటికెడు పసుపు (బరువు తగ్గించే కర్ క్యుమిన్ ఉంటుంది) కలపాలి. ఈ డ్రింక్‌ను నెల రోజుల పాటు ప్రతి రాత్రి పడుకునే ముందు తాగితే బెల్లీ ఫ్యాట్ వేగంగా కరిగిపోతుంది. వంటల్లో దాల్చినచెక్క పొడి: రోజువారీ వంటల్లో, సలాడ్స్, టీలలో దాల్చినచెక్క పొడిని కలుపుకోవడం ద్వారా కూడా బరువు తగ్గవచ్చు. ఇది కేవలం ఆరోగ్య ప్రయోజనాలే కాకుండా, వంటలకు అదనపు రుచి, సువాసనను అందిస్తుంది. పొట్ట చుట్టూ కొవ్వు ఎక్కువగా ఉన్నవారికి గుండె జబ్బులు, మధుమేహం, ఆస్తమా వంటివి వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఈ పద్ధతులను పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు, బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించుకోవచ్చు.

## ఈ పండు తింటే అరగంటలో కడుపు క్లీన్..!

గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో హిస్టమైన్ ఉత్పత్తిని నిరోధించి, అలెర్జీ లక్షణాలను తగ్గిస్తుంది. అంతేకాదు.. పీచ్ పండుతో అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు. పండులో విటమిన్ ఎ, సి ఎక్కువగా ఉండటం వల్ల ఈ పండుతో ఫేషియల్ చేయడం వల్ల చర్మం ముడతలు తొలగిపోయి, చర్మ రంధ్రాలలోని మలినాలు తొలగిపోయి ముఖం శుభ్రంగా, మెరుస్తూ ఉంటుంది. పీచ్ పండు.. దీనినే స్టోన్ ఫ్రూట్, పర్షియన్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. పసుపు, తెలుపు రంగులో ఉండే ఈ పండుతో పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని జ్యూస్ రూపంలో నేరుగా కూడా తింటారు. పీచ్ పండులో విటమిన్స్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పీచ్‌లో ఫైబర్ కంటెంట్ ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల అధిక తినాల్సిన కోరిక రాదు. అయితే ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది.. అంతేకాదు డయేరియా, మలబద్ధక సమస్యలను దరిచేరకుండా చేస్తుంది.. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి పిచ్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు నిపుణులు. పిచ్ పండులో కేలరీలు తక్కువగా ఉండటం కారణంగా బరువు నియంత్రణలో ఉంచుకొవచ్చు అంటున్నారు నిపుణులు. పోషకాలు పుష్కలంగా ఉంది, ఫైబర్ అధిక మోతాదులో ఉంటుంది. పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండు కంటి ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. పిచ్ పండులో విటమిన్ ఏ తో పాటు బీటా కెరోటీన్ కూడా పుష్కలంగా ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆరోగ్యకరమైన కంటి చూపును మెరుగుపరిచి ఇది క్యాటరాక్ట్ సమస్యలు రాకుండా నివారిస్తుంది. పీచ్ పండు క్యాన్సర్ కణాలు అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది. ఈ పండు రక్తపోటును, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో హిస్టమైన్ ఉత్పత్తిని నిరోధించి, అలెర్జీ లక్షణాలను తగ్గిస్తుంది. అంతేకాదు.. పీచ్ పండుతో అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు. పండులో విటమిన్ ఎ, సి ఎక్కువగా ఉండటం వల్ల ఈ పండుతో ఫేషియల్ చేయడం వల్ల చర్మం ముడతలు తొలగిపోయి, చర్మ రంధ్రాలలోని మలినాలు తొలగిపోయి ముఖం శుభ్రంగా, మెరుస్తూ ఉంటుంది.

# సినిమా



## బ్లాక్ డ్రెస్‌లో అందాలతో మతిపోగొడుతున్న సందీప ధార్..



## విజయ దేవరకొండ, రాణా దగ్గుబాటి సహా నలుగురు టాలీవుడ్ ప్రముఖులకు ఈడీ సమన్లు

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నలుగురు టాలీవుడ్ ప్రముఖ నటీనటులకు సమన్లు జారీ చేసింది. హీరో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మిలకు సమన్లు పంపి.. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ నెల 23న రానా దగ్గుబాటి, జులై 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మిని విచారణకు హాజరుకావాలని సూచించింది. ఇదే కేసులో పేరున్న మిగతా వారికి సైతం దశలవారీగా సమన్లు జారీ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సలర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసి సమన్లు పంపింది. అక్రమ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలలో పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తున్నది. ఈ బెట్టింగ్ యాప్‌లతో మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. అయినప్పటికీ.. గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్‌లను తమ మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. ఈ టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడమే గాక, వెబ్‌సైట్ల లింక్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయని ఈడీ పేర్కొంది. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో నటీనటులు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, నిధి అగర్వాల్, ప్రణీత, మంచు లక్ష్మి, శ్రీముఖి, శ్యామల పేర్లున్నాయి. యూట్యూబర్లు హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, లోకల్ బాయ్ నాని యూట్యూబ్ ఛానెల్‌తో సహా అనేక మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లు ఈ కేసులో ఉన్నాయి. బెట్టింగ్ యాప్స్‌తో మనీలాండరింగ్‌తో పాటు హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లుగా ఆరోపణల నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. ఇదే కేసులో గూగుల్, మెటా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడం, వెబ్‌సైట్ల లింక్స్‌ను అందుబాటులో ఉంచుతున్నట్లుగా ఆరోపణలున్నాయి.

## సొంత తమ్ముడిలా చూసుకున్న తమన్

సిత్తరాల సిరపడు, దిమాక్ ఖరాబ్.. వంటి పాటలతో సెన్సేషన్ అయ్యాడు సింగర్ సాకేత్ ఎప్పుడూ చలాకీగా ఉంటూ, హుషారుగా పాటలు పాడే సాకేత్‌కు గతంలో పెద్ద యాక్సిడెంట్ జరిగింది. చావు అంచుల వరకు వెళ్లి వచ్చానంటూ ఆనాటి విషయాలు గుర్తు చేసుకున్నాడు. సింగర్ సాకేత్ మాట్లాడుతూ.. శ్రీరామనవమిరోజు భద్రాచలంలో ఓ షోకి వెళ్లినప్పుడు పట్టపగలే రోడ్డు యాక్సిడెంట్ జరిగింది. ఓ ఆయిల్ ట్యాంకర్ ఇండికేటర్ వేయకుండా సడన్‌గా టర్న్ తీసుకుంది. దాన్ని తప్పించుకోవడానికి మా కారుని కుడివైపు తిప్పాం. హమ్మయ్య అనుకునేలోపు ఎదురుగా మరో కారు వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చెల్లి కాలు ఫ్రాక్చర్ అయింది, నా వెన్నెముకకు బలమైన గాయం తగిలింది. అక్కడ దగ్గర్లో ఆస్పత్రికి వెళ్తే నా కండీషన్ చూసి హైదరాబాద్ తీసుకెళ్లమన్నారు. పక్షవాతం కూడా రావొచ్చేమోనని చెప్పారు. సింగర్ శ్రీకృష్ణ అన్నకు ఫోన్ చేసి.. మా ఇద్దరికీ యాక్సిడెంట్ అయింది, రాలేము. వేరే సింగర్స్‌ను షోకి పంపించమన్నాను. ఆయన ఉన్నచోట ఉండక తన పక్కనే ఉన్న తమన్‌కు విషయం చెప్పాడు. వెంటనే అతడు తన కంపోజింగ్ మధ్యలో ఆపేసి ఆస్పత్రికి వచ్చారు. హాస్పిటల్‌లో తనే దగ్గరుండి అన్నీ చూసుకున్నారు. ఎటువంటి సమస్యా లేదన్న తర్వాత రాత్రి 10.30 గంటలకు వెళ్లిపోయారు. డిశ్చార్జ్ అయ్యాక కూడా వారంరోజులపాటు బెడ్‌పైనే ఉన్నాను. లేచి నిలబడలేకపోయాను. అప్పుడు నాకు పెద్ద హోటల్ నుంచి కొన్నిరోజులపాటు కిచిడీ తెప్పించారు. మనసు బాగోలేదని చెప్తే ఐదు నిమిషాల్లో గోవా టికెట్లు బుక్ చేశారు. వీల్‌చైర్‌లోనే గోవా వెళ్లాను. బీచ్ చూసుకుంటూ కొంత ప్రశాంతంగా గడిపాను. అందుకే తమన్ అంటే నాకు అభిమానం, ఇష్టం అని పేర్కొన్నాడు. ఇక బిగ్‌బాస్ తొమ్మిదో సీజన్‌లో ఎంట్రీ ఇస్తున్నావా? అన్న ప్రశ్నకు ఇలా స్పందించాడు. వెళ్లను అని చెప్పను, వెళ్తున్నా అని కూడా చెప్పను. ప్రస్తుతానికైతే బిగ్‌బాస్ 9వ సీజన్‌కు వెళ్లడం లేదు. కానీ, ఎప్పుడో ఒకసారి తప్పకుండా వెళ్తా.. కెరీర్‌లో ఇంకో అడుగు ముందుకు వేశాక బిగ్‌బాస్ గురించి ఆలోచిస్తాను అని సింగర్ సాకేత్ చెప్పుకొచ్చాడు.

## అందుకే నా పాత్రలు అంతగా నచ్చేశాయి





గత కొన్నేళ్లలో తీసుకుంటే సినిమాలు చాలావరకు తగ్గించేసిన సమంత.. ఓటీటీలపై పూర్తిగా దృష్టి పెట్టింది. పలు వెబ్ సిరీసుల్లో నటించింది. ఈ క్రమంలోనే తాజాగా అమెజాన్ ప్రైమ్ బ్రాండ్ క్యాంపెన్‌లో పాల్గొంది. తన ప్రయాణం అంతా రకరకాల భావోద్వేగాలతో నిండిందని చెప్పుకొచ్చింది. సమంత మాట్లాడుతూ.. ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్ హనీ బన్నీ తదితర సిరీసుల్లో తను పోషించిన పాత్రలని గుర్తు చేసుకుంది. ప్రతి పాత్ర ప్రేక్షకులు అనుభూతి చెందేలా, ఆ పాత్ర తాలూకు భావోద్వేగాలతో మమేకమయ్యేలా ఉంటాయని అందుకే అవి అంతగా వారికి చేరువ అయ్యాయని చెప్పింది. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సామ్ సహనటుడు మనోజ్ బాజ్ పాయ్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలుచేశాడు. ఫ్యామిలీ మ్యాన్‌లో తను పోషించిన పాత్రలోని భిన్న కోణాలు తనపై ఎంత ప్రభావం చూపించాయో మనోజ్ బాజ్ పాయ్ గుర్తుచేసుకున్నాడు.

# భారత సైనికశక్తికి ప్రపంచమే సాక్షి

**న్యూఢిల్లీ:** 'ఆపరేషన్ సింధూర్' విజయంతో భారత సైనిక శక్తిని ప్రపంచమంతా ప్రత్యక్షంగా చూసిందని పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశానికున్న బలానికి, వ్యూహాత్మక సామర్థ్యానికి ఆపరేషన్ సింధూర్ నిదర్శనంగా నిలిచింది. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడంలో, ప్రపంచ శాంతికి దోహదపడటంలో చూసిన నిబద్ధత ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రదర్శితమయ్యిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్'లో ఉగ్రవాదుల 22 స్థావరాలు నేలమట్టం అయ్యాయి. ఈ తరహా మేడ్ ఇన్ ఇండియా సైనిక శక్తికి ప్రపంచాన్ని ఆలోచింపజేసింది. భారతదేశం తయారు చేస్తున్న మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలపై ప్రపంచ ఆకర్షణ పెరుగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ వర్షాకాల సమావేశాలు దేశానికి గర్వకారణమైన క్షణాలు ప్రధాని అభివర్ణించారు. ప్రపంచ వేదికపై భారతదేశం సాధించిన అద్భుతమైన విజయాలను మోదీ ప్రస్తావించారు. ఉభయ సభలలో మొదటి రోజు



ఎజెండాను చర్చించేందుకు కాంగ్రెస్ ఎంపీలు ఈరోజు ఉదయం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో సమావేశం కానున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో జాతీయ భద్రత, విదేశాంగ విధాన వైఫల్యంపై చర్చించేందుకు కాంగ్రెస్ ఎంపీ బి మాణికం ఠాగూర్ వాయిదా తీర్మాన నోటీసును ప్రవేశపెట్టారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు కాంగ్రెస్ ఎంపీ రణదీప్ సుర్జేవాలా సోమవారం రాజ్యసభలో రూల్ 267 కింద నోటీసు ఇచ్చారు. అత్యవసర విషయాలను చర్చించేందుకు రూల్ 267 అనుమతిస్తుంది. ప్రభుత్వం ఈ సమావేశాల్లో జీఎస్టీ, గనులు, క్రీడలు తదితర బిల్లులపై చర్చించాలని భావిస్తోంది. కొత్త ఆదాయపు పన్ను బిల్లు- 2025ను పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ దీని నివేదికను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా జరిగేలా కేంద్ర ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభలో పాలక, ప్రతిపక్ష పార్టీలు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. పార్లమెంట్‌లోని నియమ నిబంధనలకు అనుగుణంగా అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## ఆయన మీకేమైనా స్నేహితుడా..? మర్యాద ఇవ్వండి..!

# న్యాయవాదిని మందలించిన సుప్రీంకోర్టు!

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషనర్ తరఫు న్యాయవాదిని సుప్రీంకోర్టు మందలించింది. ఆయన ఇంట్లో నోట్ల కట్టలు బయటపడిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇదే అంశంలో ఈ పిటిషన్ మూడోదని.. దీన్ని అత్యవసర విచారణ కోసం జాబితా చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ ధర్మాసనం ఎదుట న్యాయవాది మాథ్యూస్ నెడుంపారా కోరారు. ఇప్పుడు కొట్టివేయమంటారా? అని ప్రశ్నించారు. పిటిషన్‌ను తగిన సమయంలోనే జాబితా చేస్తామని సీజేఐ తెలిపారు. న్యాయవాది నెడుంపారా మాట్లాడుతూ పిటిషన్‌ను కొట్టివేయడం అసాధ్యమని.. ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందేనన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరపాలన్నారు. అయితే, హైకోర్టు న్యాయమూర్తిని వర్మ అని ఏకవచనంతో న్యాయవాది సంబోధించడంతో ధర్మాసనం సీనియస్‌గా తీసుకుంది. 'ఆయనకు మీకు స్నేహితుడా? ఆయన ఇప్పటికే జస్టిస్ వర్మే. మీరు ఆయనను అలా ఎలా సంబోంధిస్తున్నారు? కొంత మర్యాద ఇవ్వండి. మీరు ఓ న్యాయమూర్తిని అలా సూచిస్తున్నారు. అతను ఇప్పటికీ న్యాయమూర్తే' అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. దానికి న్యాయవాది బదులిస్తూ 'ఈ గొప్పదనం ఆయనకు వర్తించదని అనుకున్నారు. పిటిషన్‌ను జాబితా చేయండి' అని పేర్కొనగా.. సీజేఐ స్పందిస్తూ 'మీరు కోర్టుకు దిశానిర్దేశం చేయొద్దు' అంటూ



సీజేఐ హెచ్చరించారు. ఇదిలా ఉండగా అంతర్గత దర్యాప్తు నకమిటీ నివేదికను సవాల్ చేస్తూ ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన విచారణ కమిటీ నివేదికను కొట్టివేయాలని జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును కోరారు. కమిటీ నివేదిక తన హక్కులను ఉల్లంఘించిందని, కమిటీ రిపోర్టు ఆధారంగా తనపై అభిశంసన ప్రక్రియ ప్రారంభించాలన్న మాజీ చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచనను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవాలను పరిశీలించకుండానే విచారణ కమిటీ తుది నిర్ణయానికి వచ్చిందని, బర్డెన్ ఆఫ్ ప్రూఫ్‌ను తనపై మోపడం తప్పని పేర్కొన్నారు. కమిటీ అభిప్రాయాలను తప్పని నిరూపించాల్సిన బాధ్యతను తప్పుగా తనపై మోపారని ఆరోపించారు. తనపై అభిశంసన ప్రక్రియ ప్రారంభించాలన్న సూచనపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలైన విషయం తెలిసిందే. ఆయనపై అభిశంసనకు మార్గం సుగమమైంది. అభిశంసనకు సంబంధించిన మోషన్‌పై సభ్యులు సంతకాలు చేశారు.

## టెక్నాలజీతో నెంబర్ వన్‌గా

# అహ్మదాబాద్ సిటీ

**గాంధీనగర్ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్ దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవతరించింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో నిలిచింది. పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ, వ్యర్థాల ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆ నగరం అనేక చర్యలు తీసుకుంటోంది. వరదలను నివారించడానికి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ, రియల్ టైమ్ పర్యవేక్షణ చేస్తోంది. అయితే హైదరాబాద్‌ను మాత్రం వరదల సమస్య పట్టిపీడిస్తోంది. జాతిపిత మహాత్మా గాంధీ పరిశుభ్రతకు చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. పొలిటికల్ ఫ్రీడమ్ కంటే పరిశుభ్రతే ముఖ్యం అని ఆయన చెప్పారు. పారిశుద్ధ్యం లేకుండా కేవలం రాజకీయ శక్తి ఏం చేయలేదని అన్నారు. అయితే మహాత్ముని మాటలే అక్షరాలా పాటిస్తూ..దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవతరించింది గుజరాత్‌లోని అహ్మదాబాద్. పది లక్షల కన్నా జనాభా ఎక్కువ ఉన్న పెద్ద నాగరాల్లోకెల్లా.. క్లీనెస్ట్ సిటీగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుంచి.. తన ర్యాంక్‌ను మెరుగుపరుచు కుంటూ వస్తోందీ సిటీ.పరిశుభ్రత విషయంలో మేటిగా ఉన్నా.. ఈ నగరాన్ని వరదలు వేధిస్తున్నాయి. ఇప్పుడు ఈ నగరం ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌పై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి అహ్మదాబాద్ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఎలా అమలు చేస్తున్నారు? వరదల నివారణకు అహ్మదాబాద్ ఏం చేస్తోంది? చిన్న వర్షానికే రోడ్లు నదులుగా మారే హైదరాబాద్.. దాన్నుంచి ఏం నేర్చుకోవచ్చు అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 జాబితాలో టాప్‌లో నిలిచిన అహ్మదాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు బహూకరించారు. భోపాల్, లఖ్‌నవూ.. తర్వాతి స్థానంలో ఉన్నాయి. ఇక ఇండోర్, సూరత్, నవీ ముంబై వంటి సిటీలు సూపర్ స్వచ్ఛ్ లీగ్ గ్రూప్‌లోకి వెళ్లగా.. హైదరాబాద్ ఆరో స్థానంలో నిలిచింది. కంటోన్మెంట్ బోర్డు ర్యాంకుల్లో.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు తొలి స్థానంలో నిలిచి రికార్డు క్రియేట్ చేసింది. అయితే ఈ లిస్ట్‌లో అహ్మదాబాద్‌కు మొదటి స్థానం ఊరికే రాలేదు. దాని కోసం అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చాలా శ్రమించింది. అనేక చర్యలు చిత్తశుద్ధితో అమలు చేసింది.అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిరోజు 20 లక్షల గృహాలు, 5 లక్షల కమర్షియల్ ప్రాపర్టీల నుంచి చెత్త సేకరిస్తోంది. ఇందుకోసం జీపీఎస్ ఉన్న 1,850 పైగా వాహనాలు ఉపయోగిస్తోంది. 4800 మంది రాత్రి రోడ్లు ఊడ్చే పారిశుధ్య కార్మికులతో సహా మొత్తం 9000 మంది, 56 మెకానికల్ రోడ్ స్వీపింగ్ మెషీన్లు ప్రతిరోజు 1500 కిలో మీటర్ల రోడ్లను ఊడుస్తున్నాయి. నగరంలో 43,000 పాయింట్లను గుర్తించి.. టార్గెటెడ్ మెయింటేనెన్స్ చేస్తున్నారు.తెలంగాణలో ఇంతకు ముందు చేసినట్లే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. రెడ్యూస్, రీ-యూజ్, రీసైకిల్ అనే త్రీఆర్ సూత్రాల ఆధారంగా చెత్త నిర్వహణ చేస్తున్నారు. నగర సాలిడ్ వేస్ట్‌ను 100 శాతం ప్రాసెస్ చేస్తున్నారు. 'మై థైలీ' (పాత దుస్తుల నుంచి క్యారీ బ్యాగ్‌లు తయారు చేయడం) వంటి వాటిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నారు.రెగ్యులర్‌గా మెయింటేన్ చేసే పబ్లిక్ టాయిలెట్లను నగరవ్యాప్తంగా ఏర్పాటు చేశారు. 250 పైగా టాయిలెట్లను రెనోవేట్ చేశారు. మహిళల కోసం పింక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. చెత్త కుండీలను ఏర్పాటు చేశారు. డ్రైనేజీ, పైపులైన్ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేశారు. వేస్ట్ టూ ఆర్ట్ అనే ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.పిరానా డంప్‌యార్డ్‌లో పేరుకుపోయిన 12.5 మిలియన్ మెట్రిక్ టన్నుల చెత్తను మొత్తం ప్రాసెస్ చేశారు. బయోరీమిడియేషన్ పద్ధతిలో తొలగించి.. దాన్ని రెఫ్యూజ్ డెరైవ్డ్ ఫ్యూయెల్ - రీసైకిల్ చేయలేని సాలిడ్ వేస్ట్‌ను ప్రాసెస్ చేస్తే వచ్చే ఇంధనం), ఇనర్ట్ మెటీరియల్‌గా (సాధారణ పరిస్థితుల్లో ఇతర పదార్థాలతో రియాక్షన్ కానివి, మట్టిలో అంత త్వరగా కలిసిపోనివి) మార్చారు.రోజుకు 1,000 మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్.. 15 మెగా వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తోంది. ఇక పొడి చెత్తను నిర్వహించేందుకు 9 మెటీరియల్ రికవరీ ప్లాంట్లను మహిళను ఆపరేట్ చేస్తున్నారు.నగరంలోని గోడలపై అందమైన కళారూపాలను వేస్తున్నారు. అలాగే చారిత్రక వారసత్వ కట్టడాలు, ప్రాంతాల వద్ద, పబ్లిక్ ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు చేపడుతున్నారు.పరిశుభ్రత నిబంధనలు పాటించని వారికి జరిమానాలతో బుద్ధి చెబుతోంది అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఇప్పటివరకు ఫైన్ల రూపంలో రూ.12 కోట్లు వసూలు చేసిందంటేనే.. ఎంత పకడ్బందీగా నిబంధనలు అమలు చేస్తోందో తెలుసుకోవచ్చు. చెత్త నిర్వహణ సమర్థంగా చేయడానికి ఏఎంసీ టెక్నాలజీని ఉపయోగించుకుంటోంది. చెత్త కుండీలు, చెత్త సేకరించే వాహనాలకు జీపీఎస్, రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ట్యాగ్‌లు జతచేశారు. దీని ద్వారా వేస్ట్ కలెక్షన్ రూట్లు, వాహనాల కదలికలు, చెత్త నిర్వహణ సమర్థతను.. సెంట్రల్ కంట్రోల్ రూమ్‌తో పర్యవేక్షిస్తున్నారు. ఇక చెత్త సేకరణ, ట్రాన్స్‌పోర్టేషన్‌ను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టర్లకు సరైన సమయంలో ఏఎంసీ పేమెంట్లు చేస్తోందని తెలుస్తోంది. దానివల్ల జవాబుదారీతనం ఉంటోందని సమాచారం. ప్రజల ఫిర్యాదులను కూడా ట్రాక్ చేసి, పరిష్కరిస్తున్నారు.స్వచ్ఛ్ సర్వే క్షణ్‌లో వరదల నిర్వహణను కూడా పరోక్షంగా పరిగణలోకి తీసుకుంటారు. అర్బన్ వాటర్, సానిటేషన్ మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేవా అని కూడా లెక్కిస్తారు. అయితే వరదలను నియంత్రించడంలో అహ్మదాబాద్ కూడా చాలా సవాళ్లు ఎదుర్కొంటోంది. నగరంలో మూడింట్లో ఒకవంతు మాత్రమే డ్రైనేజీ నెట్వర్క్ ఉంది. కానీ, హైదరాబాద్‌తో పోలిస్తే అహ్మదాబాద్ మెరుగైన చర్యలు తీసుకుంటోంది.ఆ 14 గ్రామాల్లో ఇద్దరు సర్పంచ్‌లు, రెండు రాష్ట్రాల స్కీమ్‌లు.. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య పంచాయితీ తెగేదెలా? ప్రజల కోరిక ఏంటి?వరదలను అంచనా వేయడానికి 25 ఆటోమెటిక్ రెయిన్ గేజ్‌లను అహ్మదాబాద్ మోహరించింది. 19 కంట్రోల్ రూమ్‌లు, 2500 సీసీటీవీ కెమెరాలతో రియల్‌టైమ్ పర్యవేక్షణ, ప్రతిస్పందనలను చూసుకుంటోంది. నగరవ్యాప్తంగా ఇంకుడు గుంతలను నిర్మిస్తోంది. దీనివల్ల వరద రిస్క్ తగ్గడమే కాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి. ఇక లొకేషన్ స్పెసిఫిక్ వరద నిర్వహణ మోడల్స్ అభివృద్ధి చేయడానికి ఐఐటీ గాంధీనగర్, యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.మరోవైపు, హైదరాబాద్‌లోనూ వరద సమస్య తీవ్రంగా ఉంది. చిన్న వర్షం పడితేనే రోడ్లు జలమయం అవుతున్నాయి. గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో కూడా రోడ్లు నదుల్లా మారాయి. నాలాలు, చెరువులు ఆక్రమణకు గురవడం, సరైన డ్రైనేజీ నిర్వహణ లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. చిన్న వర్షానికే రోడ్లపై పొంగిపొర్లే డ్రైనేజీలు చూస్తే.. సిటీ డ్రైనేజీ వ్యవస్థ ఏ తీరున ఉందో చెబుతోంది. రోడ్లే కాదు, ఆఖరికి ఫ్లైఓవర్లు కూడా నదుల్ని తలపిస్తున్నాయంటే.. వరద నిర్వహణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న అర్బన్ ప్రాంతాలు పరిశుభ్రతతో పాటు వరద నిర్వహణపై కూడా శ్రద్ధ పెట్టాలి.

## పార్లమెంట్ తొలిరోజునే సమావేశాల్లో తీవ్ర గందరగోళం



**న్యూ డిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజునే సమావేశాల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి అంశంపై ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేందుకు ప్రయత్నించారు. అయితే, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, సభా నాయకుడు జేపీ నడ్డా గట్టిగానే సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడి నిందితులను ఇంకా పట్టించుకోలేదన్నారు.అంశంపై అన్ని పార్టీలు ఐక్యంగా ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, దాడితో పాటు ఆ తర్వాత జరిగిన ఘటనలపై సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దీన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వయంగా అంగీకరించారని గుర్తు చేశారు. అదే సమయంలో చాలామంది సీనియర్ సైనిక అధికారులు సైతం అనేక విషయాలను వెల్లడించారన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో సమాచారం ఇవ్వాలన్నారు. తన మధ్యవర్తిత్వంతోనే కాల్పుల విరమణ ఒప్పందం కురిదిందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 24 సార్లు చెప్పారని.. వేరే దేశానికి చెందిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దేశానికే అవమానకరమన్నారు. అనంతరం జేపీ నడ్డా మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ గురించి సహా ప్రతి అంశంపై చర్చించిస్తామని.. ప్రతి అంశాన్ని సభ టేబుల్‌పై ఉంచుతామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రధానమంత్రి నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్‌లో జరిగినట్లుగా ఇలాంటి ఆపరేషన్ జరగలేదన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చ కోసం సభలో నోటీసు ఇచ్చారని.. ప్రభుత్వం చర్చిస్తుందని.. ప్రతి ప్రశ్నలకు సమాధానం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోంది



**న్యూ డిల్లీ :** గత నెల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేశారు. ప్రమాద ఘటనపై ప్రాథమిక నివేదిక వచ్చిందని.. దాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. తుది నివేదిక వచ్చాకే ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు తెలుస్తాయన్నారు. అయితే, ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సొంత అభిప్రాయాలు చెప్పడం సరికాదన్నారు.రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిబంధనల ప్రకారమే దర్యాప్తు చేపట్టాం. అంతర్జాతీయ ప్రొటోకాల్ ప్రకారమే దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోంది. ఇప్పటికే ప్రాథమిక నివేదిక వచ్చింది. తుది నివేదికలో మరిన్ని వివరాలు తెలుస్తాయి. బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నా డేటాను రిట్రీవ్ చేశాం. బ్లాక్‌బాక్స్‌ను తొలిసారి డీకోడ్ చేయగలిగాం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరకుండా చర్యలు తీసుకుంటున్నాం. విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణకు చర్యలు చేపట్టాం. సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. 90 శాతం వరకు పోస్టులు భర్తీ జరిగేలా చేస్తాం' అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## కాంగ్రెస్‌ది 'ఎమర్జెన్సీ'.. భాజపాది సూపర్ ఎమర్జెన్సీ



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌పై భాజపా, ఎన్నికల సంఘం కలిసి కుట్ర చేస్తున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తృణమూల్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆమె ప్రసంగించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లోని బెంగాలీ ప్రజలను వేధిస్తున్నారని, నిర్బంధ శిబిరాల్లో ఉంచుతున్నారని ఆరోపించారు. కేంద్రం నుంచి భాజపాను గద్దె దించేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని బెంగాల్ ప్రజలు ఎందుకు వేధింపులకు గురవుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా భాజపా పాలిత రాష్ట్రాల్లోని మహిళలు వేధింపులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సి ఉంది. బెంగాల్‌లో అధికార మార్పిడి జరిగితే అభివృద్ధి ఏంటో చూపిస్తామని భాజపా నేతలు అంటున్నారు. గత 11 ఏళ్లలో దేశానికి ఆ పార్టీ చేసిందేంటి?బెంగాల్ ప్రజలను, వారి భాషను భాజపా తక్కువ చేసి చూస్తోంది. ఇది ఆగకపోతే.. మా ప్రతిఘటన దిల్లీకి వినిపిస్తుంది. బెంగాల్ భాషపై భాజపా వివక్షకు నిరసనగా జులై 27 నుంచి భాషా ఉద్యమం చేపట్టబోతున్నాం. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలవాలి. ఆ తర్వాత దిల్లీ పీఠాన్ని కదిలించేందుకు బయల్దేరి వెళ్దాం. గతంలో కాంగ్రెస్ తీసుకొచ్చిన ఎమర్జెన్సీ గురించి భాజపా తరచూ ప్రస్తావిస్తుంటుంది. కానీ, అంతకు మించి 'సూపర్ ఎమర్జెన్సీ'ని కమలం పార్టీ అమలు చేస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ప్రస్తుతం బిహార్‌లో భాజపా వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారు. ఇదే విధానాన్ని పశ్చిమబెంగాల్‌లోనూ చేపడతామంటే కుదరదు. కచ్చితంగా వ్యతిరేకిస్తాం. వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొడతాం. రాష్ట్రంలోకి వారిని అనుమతించే అవకాశమే లేదు" అని మమత తేల్చి చెప్పారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.